ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

సంగారెడ్డి

20

మంగళవారం 29 ఆగస్టు 2017





ఇక రైతే రాజు

- రైతు సమన్వయ సమితులకు శ్రీకారం
- నామినేటేడ్ పద్ధతిన ఎంపిక
- ఎమ్మెల్యే, మంత్రి స్థాయిలో పర్యవేక్షణ
- వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల హాస్టల్ ప్రారంభోత్సవంలో మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

5 లో


హాస్టల్‌లో గదులను ప్రారంభిస్తున్న మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

మూడేళ్లలో 525 గురుకులాలు



కళాశాల ప్రారంభోత్సవానికి బురద రోడ్డులో వెళ్తున్న కడియం శ్రీహరి

- ప్రభుత్వ కళాశాలల్లో 50వేల సీట్లు పెరిగాయి
- రూ.325 కోట్లతో కళాశాలలకు కొత్త భవనాలు
- ప్రైవేట్‌కు దీటుగా నాణ్యమైన విద్య
- పాలిటెక్నిక్‌లో వచ్చే ఏడాది నుంచి సివిల్ ఇంజనీరింగ్
- ప్రభుత్వ విద్యాసంస్థలపై ప్రజల్లో పెరిగిన విశ్వాసం
- మౌలిక సదుపాయాల కల్పనకు కృషి
- డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి



ఇస్మాయిల్‌ఖాన్‌పేటలో పాలిటెక్నిక్ కళాశాల భవనాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం కడియం

5 లో



నీట మునిగిన పంట

5 లో

భారీ వర్షం

- నీట మునిగిన పంటలు
- పత్తి, పెసర, చెరకు రైతులకు నష్టం
- ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు
- కోతకు గురవుతున్న రోడ్లు
- గ్రామాల మధ్య రాకపోకలు బంద్
- ఝరాసంగంలో అత్యధిక వర్షపాతం
- 5.32 సెం.మీ.గా నమోదు
- ఇతర ప్రాంతాల్లో ఓ మోస్తరు

మమ్మీ, డాడీ సారీ...!



- కాలేజీలో నరకం అనుభవిస్తున్నా
- హాస్టల్‌లో అన్నీ సమస్యలే
- ఎవరికి చెప్పినా పట్టించుకోవడం లేదు
- పాలిటెక్నిక్ విద్యార్థిని సూసైడ్‌నోట్
- ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య

మృతురాలు సహస్ర (ఫైల్‌ఫోటో)

3 లో



వ్యర్థాల డంప్‌కు చెక్?

- పారిశ్రామిక వాడలో సీసీ కెమెరాల ఏర్పాటు
- పోలీసు, పీసీబీ ఆధ్వర్యంలో నిఘా
- జిన్నారంలో నేరాలు, కాలుష్య నియంత్రణకు కృషి

4 లో

గడ్డపోతారంలోని ఓ పరిశ్రమ వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరా

మిస్ ఇండియా ఏషియా పసిఫిక్ - 2017 టైటిల్ విజేత మానస జొన్నలగడ్డ

20 లో



మిస్ ఇండియా ఏషియా పసిఫిక్‌గా గీతం విద్యార్థిని

- మరో విద్యార్థినికి గిన్నిస్ రికార్డు

ఇంటర్వ్యూ



ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు

• సంగారెడ్డి తహసీల్దార్ విజయ్‌కుమార్

సంగారెడ్డి రూరల్ : ప్రభుత్వ స్థలాలను ఎవరైనా ఆక్రమించాలని ప్రయత్నిస్తే వారెంతటి వారైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సంగారెడ్డి తహసీల్దార్ విజయ్‌కుమార్ 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో హెచ్చరించారు.

మండలంలోని ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మట్టి తరలిస్తున్నారు. వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

మండలంలో ఏ గ్రామంలో కూడా ప్రభుత్వ భూముల్లోని మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. నిబంధనల ప్రకారం రెండు పర్యాయాలు పట్టుబడితే జరిమానా విధిస్తాం. వరుసగా మూడు సార్లు పట్టుబడితే కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.

ఇసుక ఫిల్లర్లు పూర్తిగా నిషేధించినా కొన్ని ప్రాంతాల్లో నడుస్తున్నాయి. మండలంలో ఇసుక ఫిల్టర్లు ఏవైనా నిర్వహిస్తున్నారా ?

ఇసుక ఫిల్టర్ల వ్యాపారం పూర్తిగా నిషేధించాం. సంగారెడ్డి మండలంలో ఎక్కడా నిర్వహించడం లేదు. ఒకవేళ నిర్వహిస్తున్నట్టు మా దృష్టికి తీసుకువస్తే వారిపై చర్యలు తీసుకుంటాం.

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకంలో ఇప్పటి వరకు ఎంత మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు ?

నేను వచ్చిన తరువాత కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకంలో ఇప్పటివరకు 200 మందికి చెక్కులు అందజేశాం. మరికొందరు లబ్ధిదారులకు చెక్కులు సిద్ధం చేశాం. వాటిని త్వరలో అందజేస్తాం.

మండలానికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఎన్ని మంజూరయ్యాయి. నిర్మాణం ఎప్పుడు ప్రారంభిస్తారు ?

మండలంలో ఫసల్‌వాది, కులబ్‌గూర్, ఇస్మాయిల్‌ఖాన్‌పేట, సంగారెడ్డి పట్టణంలో కలిపి మొత్తం 450 ఇళ్లు మంజూరయ్యాయి. మొదటి విడతలో ఇస్మాయిల్‌ఖాన్‌పేట గ్రామంలో 30 ఇళ్ల నిర్మాణం ప్రారంభించాం. మిగతా వాటిని రెండో విడతలో త్వరలో ప్రారంభిస్తాం.



పాఠశాలకు ప్రయోగశాల

- ప్రభుత్వ బడులలో ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు
- రూ.10 లక్షలతో అటల్ టింకరింగ్ ల్యాబ్ పథకం మంజూరు
- దరఖాస్తుకు ఆగస్టు 31 చివరి తేదీ

కోహెడ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటల్ టింకరింగ్ ల్యాబ్ పథకం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు వరం కానుంది. ప్రభుత్వం కోరినట్లు పాఠశాలలో సౌకర్యాలు ఉంటే రూ.10 లక్షల విలువైన ల్యాబ్ మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని ఉన్నత పాఠశాలలు ఈ నెల 31వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న పాఠశాలలను సంబంధిత శాఖ అధికారులు మూడు దశల్లో ఎంపికకు పరిశీలిస్తారు. సైన్సుపై మక్కువ, చదువుపై శ్రద్ధ, క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలని తపన ఏర్పడేలా విద్యార్థులను తీర్చిదిద్దడానికి ఈ ప్రయోగశాల ఉపయోగపడనుంది.

దరఖాస్తు విధానం

డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎన్ఐటీఐ.జీవోవీ.ఇన్. అనే వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. పథకం వివరాలను పూర్తిగా తెలిపేలా పేజీలో ఉంటుంది. కింది బాగంలో ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ ఎరుపు రంగు అక్షరాలు ఉంటాయి. దాని మీద క్లిక్ చేస్తే దరఖాస్తు ఫారం కనిపిస్తుంది. ఇందులో అడిగిన వివరాలను నమోదు చేయాలి. ఈనెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది.

ఎంపికైతే రూ.10లక్షల విలువైన ల్యాబ్

కేంద్ర ప్రభుత్వం కోరిన నిబంధనలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉన్నట్లయితే రూ.10 లక్షల విలువైన ల్యాబ్ మంజూరు అవుతుంది. 6-10వ తరగతి వరకు సైన్స్ అధ్యాయనానికి అవసరమైన ప్రయోగశాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. విద్యార్థులు సొంతంగా ప్రయోగాలు చేయడానికి అవసరమైన పరికరాలు అందచేస్తుంది. సువిశాలమైన ప్రయోగశాల, పరికరాలు, రసాయనాలు, ముడిసరుకులు అందుబాటులో ఉంటాయి. దీంతో విద్యార్థుల ఉపాధ్యాయుల పర్యవేక్షణలో స్వతంత్రంగా ప్రయోగాలు చేసి ఎదుగుతారు.

ఎంపిక విధానం

ఆన్‌లైన్ ద్వారా అందిన దరఖాస్తులను ప్రభుత్వం మొదటి దశలో పరిశీలిస్తుంది. ప్రభుత్వం కోరినట్లు వివరాలు, పాఠశాల సౌకర్యాలు సంతృప్తిగా ఉన్నాయో లేదో ప్రాథమికంగా పరిశీలిస్తారు. దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో కేంద్రం నియమించిన ఒక పరిశీలన బృందం ప్రత్యేకంగా పాఠశాలను సందర్శిస్తుంది. అనంతరం 20 రోజుల తరువాత కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన నీటి ఆయోగ్ అధికారులు మరోసారి పాఠశాలను పరిశీలిస్తారు. అనంతరం మరో 20 రోజుల తరువాత పాఠశాల పథకానికి ఎంపికైన విషయాన్ని సమాచారం అందిస్తారు.

పథకంపై అవగాహన కల్పించ లేదు



కేంద్ర ప్రభుత్వం ఇలాంటి ప్రయోగశాలను ఏర్పాటు చేస్తే ప్రభుత్వ పాఠశాలలు మంరింత బలోపేతం అవుతాయి. అయితే పథకంపై జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు సైన్సు ఉపాధ్యాయులకు అవగాహన కల్పించలేదు. ఈ పథకం ఉన్నట్లు కూడా కొన్ని పాఠశాలలకు తెలియదు. నెల క్రితం ఓ కర పత్రం పంపించారు తప్ప ఇంత మంచి పథకం అని విద్యాశాఖ అధికారులు మాకు వివరించేలేదు.

- ఈ.భాస్కర్‌రెడ్డి,
జీవశాస్త్రం ఉపాధ్యాయుడు,
జడ్పీహెచ్ఎస్ తంగళ్లపల్లి




దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

ఉద్యోగపర్వం

• ఎన్పీఆర్డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య



సంగారెడ్డి రూరల్ : దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఏ ప్రభుత్వాలు వచ్చినా పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయి. వందశాతం అర్హత ఉన్న వారికి సైతం పింఛన్లు అందించడంలో అధికారులు వివక్ష చూపుతున్నారు. సదరన్ క్యాంపులో దివ్యాంగులకు సరైన సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి బస్‌పాస్‌లు మంజూరు చేయాలని ఎన్నిసార్లు కోరిన సకాలంలో అందించడం లేదు. బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. అర్హత కలిగిన విద్యావంతులకు అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగాల్లో నియమించాలి. చదువు తక్కువగా ఉన్నవారికి ఉపాధి కల్పించేందుకు ఎలాంటి ష్యూరిటీలు లేకుండా బ్యాంకుల ద్వారా రుణాలను అందించి ఆదుకోవాలి. జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ప్రభుత్వాలు నామమాత్రంగా నిర్వహించి చేతులు దులుపుకుంటున్నాయి. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలి.



విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుడు

• సిద్ధాంతి మహేశ్వర శర్మ

భక్తి

సంగారెడ్డి రూరల్ : విఘ్నేశ్వరుడిని భక్తి శ్రద్ధలతో కొలిస్తే విఘ్నాలను తొలగిస్తాడు. వినాయకుడి పూజలో ఉపయోగించే పత్రాలు ఆరోగ్యాన్ని కాపాడతాయి. ఈ 21 రకాల ఆకులు ఔషధగుణాలను కలిగి ఉన్నాయి. వీటిలో మాచీ పత్రి, గరిక, ఉత్తరేణి, గన్నేరు, దేవదారు, జాజి ఆకు, రావి, వాకుడాకు, మామిడి, జమ్మి, ఉమ్మెత్త, తులసి, విష్ణుకాంత, మరువం, దేవకాంచనం, తెల్లమద్ది, మాలేదు, రేగు, దానిమ్మ, వావిలి ఆకులు ఔషధగుణాలను కలిగి ఆరోగ్యంగా ఉంచుతాయి. గణనాథుడిని ప్రతిష్ఠించిన భక్తులు మండపాల వద్ద భజనలు, భక్తిగీతాలతో ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించాలి. ఇతరుల మనోభావాలను కించపరిచేలా ఉంచకుండా పలు జాగ్రత్తలను పాటించి అందరితో ప్రేమానురాగాలను కలిగి ఉండాలి. వినాయక నవరాత్రోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించి మన సంస్కృతి సంప్రదాయాలను గౌరవించి అందరికి ఆదర్శంగా నిలవాలి. దేశంలో ఏ ఆలయాల్లో అయినా సరే శుభకార్యాల్లో ముందుగా ఏకదంతుడికే తొలి పూజలను నిర్వహిస్తారు. ఏ ముఖ్య కార్యం తలపెట్టినా మొదటగా విఘ్నేశ్వరుడిని పూజిస్తే విజయం సిద్ధిస్తుంది.



జానపద కళలకు తెలంగాణ పుట్టినిల్లు

● జిల్లా కలెక్టర్ మాణిక్యరాజ్ కన్నన్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మాణిక్యరాజ్ కన్నన్

సంగారెడ్డి అర్బన్: జానపద కళలకు తెలంగాణ పుట్టినిల్లని జిల్లా కలెక్టర్ మాణిక్యరాజ్ కన్నన్ అన్నారు. సంగారెడ్డిలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఏర్పాటు చేసిన ప్రపంచ జానపద దినోత్సవం-జానపద జాతర కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎదిగిన సమాజం నుంచే జానపదం పుట్టిందన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా వారి కళను గౌరవిస్తూ అదే వృత్తిలో కొనసాగుతున్న కళాకారులను వచ్చే తరాలకు జానపద కళలు అందించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కళాప్రదర్శనలు చేసిన బృందాలకు ఆయన ప్రశంసా పత్రాలు అందజేశారు. అంతకు ముందు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంగారెడ్డి ఐబీ వద్ద జానపద జాతర ర్యాలీని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌తో కలిసి జాయింట్ కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో రఘురాంశర్మ, డీపీఆర్వో యామిని, జిల్లా సంక్షేమాధికారి మోతి, డీఈవో విజయకుమారి, డీపీవో వెంకటేశ్వర్లు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీధర్, జానపద కళాకారుల రాష్ట్ర కోశాధికారి నారాయణరావు, సాంస్కృతిక సారథి కళాకారులు, జానపద కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రదర్శనలిస్తున్న కళాకారులు

గిరిజనులకు గీతారెడ్డి మనోధైర్యం



అతిసార బాధితులకు పండ్లు అందజేస్తున్న ఎమ్మెల్యే జె.గీతారెడ్డి

కోహీర్: కోహీర్ మండలం గొటిగార్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోగల సిద్దాపూర్ గిరిజన తండాకు చెందిన పలువురు గిరిజనులకు అతిసార వ్యాధి సోకిందన్న సమాచారంతో సోమవారం రాత్రి జహీరాబాద్ ఎమ్మెల్యే జె.గీతారెడ్డి సిద్దాపూర్‌ను సందర్శించి అతిసార వ్యాధి సోకిన బాధితులకు మనోధైర్యాన్ని ఇచ్చారు. ఎలాంటి సమస్యలు వచ్చినా తన దృష్టికి తేవాలని ఆమె తెలిపారు. గిరిజనుల అభివృద్ధికి తాను ఎంతగానో కృషి చేస్తానన్నారు. ఎల్లవేళల గిరిజనుల మేలు కోసం పాటుపడుతానన్నారు. అనంతరం అతిసార వ్యాధి బాధితులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంలింగారెడ్డి, గ్రామ సర్పంచ్ రాచయ్య తదితరులు పాల్గొన్నారు.

మమ్మీ.. డాడీ సారీ..!

● కాలేజీలో నరకం అనుభవిస్తున్నా
● ఎవరికి చెప్పినా పట్టించుకోవడం లేదు
● సూసైడ్ నోట్‌లో పాలిటెక్నిక్ విద్యార్థిని
● ఫ్యాన్‌కి ఉరేసుకుని ఆత్మహత్య



హాస్టల్‌లో మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసు

హత్నూర: మమ్మి, డాడీ.. ఈ కాలేజీలో నన్ను ఎందుకు చేర్పించారు. ఇక్కడ నరకం అనుభవిస్తున్నా... మా బాధలను ఎవరూ అర్థం చేసుకోరు. ఇక్కడ ఉండలేక పోతున్నా... అంటూ సూసైడ్ నోట్ రాసి పాలిటెక్నిక్ విద్యార్థిని సహస్ర ఆత్మహత్యకు పాల్పడింది. సంఘటన హత్నూర మండలం తుర్కలఖానాపూర్ శివారులోని రత్నపురి పాలిటెక్నిక్ కళాశాల వసతి గృహంలో ఆదివారం అర్ధరాత్రి జరిగింది.

నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణానికి చెందిన అనకాపల్లి రాజశేఖర్, అరవిందా దంపతుల కూతురు సహస్ర (17). పదో తరగతి వరకు కల్వకుర్తిలోనే చదివింది. అక్కడి పాఠశాలలో ఆమె టాపర్. తమ కూతురిని ఉన్నతంగా చదివించాలని భావించి చాలా తల్లిదండ్రులు. హత్నూర మండలం తుర్కలఖానాపూర్ శివారులోని రత్నపురి పాలిటెక్నిక్ కళాశాలలో 2016లో సహస్రను అగ్రికల్చర్ డిప్లొమాలో చేర్పించారు. మొదటి సంవత్సరం ఆమె చదువుతో పాటు కళాశాల నిర్వహించే పోటీల్లో ఎప్పుడూ ముందుండేది. ప్రస్తుతం సెకండియర్ చదువుతోంది. అయితే కళాశాల వసతి గృహంలో సరైన సౌకర్యాలు లేక పోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురయింది. తమ బాధలు చెప్పుకోవడానికి మహిళా వార్డెన్ కూడా లేదని సుసైడ్ నోట్‌లో వాపోయింది. చిన్న మంచంపై ఇద్దరు విద్యార్థులు ఇరుగ్గా పడుకోవాల్సి వచ్చేదని ఆవేదన వ్యక్తం చేసింది. కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తే మరిన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నట్టు చెప్పుకొచ్చింది. తోటి విద్యార్థులు కూడా తరచూ హేళన చేస్తున్నారని వివరించింది. నన్ను క్షమించాలని కోరింది. తీవ్ర మనస్తాపానికి గురై ఆదివారం అర్ధరాత్రి సహస్ర ఫ్యాన్‌కు ఉరేసుకుంది. రాత్రి ఫ్యాన్ ఆగిపోవడంతో మెలకువ వచ్చిన తోటి విద్యార్థిని వేలాడుతున్న సహస్రను చూసి, కంగా రుగా ఇతరులను లేపింది. వారు ఆమెను కిందకు దించగా, అప్పటికే మృతి చెందింది. విషయం తెలుసుకున్న కళాశాల ఏవో భిక్షపతి, సిబ్బంది అక్కడకు చేరుకుని విద్యార్థిని కుటుంబానికి సమాచారమిచ్చారు. సోమవారం తెల్లవారుజామున ఆమె తల్లిదండ్రులు, బంధువులు కళాశాల వద్దకు చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. తండ్రి రాజశేఖర్ ఫిర్యాదు మేరకు శవపంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ రాజేష్ నాయక్ తెలిపారు. సంఘటన స్థలాన్ని సీఐ వెంకటేశం పరిశీలించారు.

వేధింపులు అవాస్తవం

తమ కళాశాలలో విద్యార్థినులపై ఎలాంటి వేధింపులు లేవని కళాశాల ఏవో భిక్షపతి తెలిపారు. మొదటి నుంచి సహస్ర అగ్రికల్చర్ డిప్లొమాలో అయిష్టంగానే చేరినట్లు తెలిపారు. కళాశాలలో ఏ పోటీలు నిర్వహించినా ముందు వరుసలో ఉండేదని, ఇలాంటి ఘటనకు ఒడిగట్టడం బాధాకరమన్నారు.

కళాశాల వద్ద ఉద్రిక్తత

రత్నపురి పాలిటెక్నిక్ కళాశాల వసతి గృహంలో విద్యార్థిని సహస్ర మృతి చెందిన విషయం తెలుసుకున్న పరిసర గ్రామాల ప్రజలు ఇక్కడి పెద్ద ఎత్తున తరలివచ్చారు. కళాశాల యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వెంటనే కేసు నమోదు చేసి కాలేజీ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో జిన్నారం సీఐ వెంకటేశం, ఎస్ఐ రాజేష్‌నాయక్ వారికి నచ్చజెప్పారు. కళాశాల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు.



మృతి చెందిన విద్యార్థిని సహస్ర


యాజమాన్యం నిర్లక్ష్యంతో కూతురు మృతి



కళాశాల వసతి గృహంలో కనీస సౌకర్యాలు కల్పించకపోవడం, సీనియర్ విద్యార్థుల ర్యాగింగ్‌తోనే తమ కూతురు ఆత్మహత్యకు పాల్పడింది. ఇక్కడి సమస్యలను ప్రతిసారి తమకు చెప్పేది. గత్యంతరంలేక నచ్చచెప్పి కళాశాలకు పంపేవారం. వసతి గృహం సమస్యలు, ర్యాగింగ్‌పై చర్య తీసుకోవాలని కళాశాల యాజమాన్యం దృష్టికి కూడా తీసుకెళ్లాం. అయినా పట్టించుకోకపోవడంతో మనోవేదనకు గురై సహస్ర బలవన్మరణానికి పాల్పడింది. కళాశాల ఏవోతో పాటు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి.

\- రాజశేఖర్, విద్యార్థిని సహస్ర తండ్రి

దేవుడా... కాలేజీలో ఉండలేకపోతున్నా..



నరకం అనుభవిస్తున్నామని గోడపై రాసిన దృశ్యం

దేవుడా ఈ కాలేజీలో ఉండలేకపోతున్నా.. నరకం అనుభవిస్తున్నా... అంటూ కళాశాల వసతి గృహంలోని గోడలపై విద్యార్థినులు రాసిన రాతలు దర్శనమిస్తున్నాయి. అంతే కాకుండా కొందరు సీనియర్ల వేధింపులతో కూడా భయాందోళనకు గురవుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. వసతి గృహంలోని ఓ విద్యార్థిని డబ్బు చోరీ అయిందన్న నెపంతో వేధించగా, ఐదు నెలల క్రితం అదే కళాశాలకు చెందిన విద్యార్థిని కళాశాల పైనుంచి దూకి ఆసుపత్రి పాలైన సంఘటనలు కూడా ఉన్నాయి. అయినా కళాశాల యాజమాన్యంలో ఎలాంటి మార్పు రాకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పేర్ల మార్పుతో జీవితాలు మారవు

● ఎన్‌పీఆర్డీ జాతీయ ఉపాధ్యక్షుడు నాగరాజు


సంగారెడ్డి రూరల్: కేంద్ర ప్రభుత్వం వికలాంగులు గా పిలిచే వారిని దివ్యాంగులుగా పేరు మార్పినంత మాత్రాన దివ్యాంగుల జీవితాలు మారవని ఎన్‌పీఆర్డీ జాతీయ ఉపాధ్యక్షుడు నాగరాజు అన్నారు. సంగారెడ్డి మండలం పోతిరెడ్డిపల్లి చౌరస్తాలోని ఓ గార్డెన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. దివ్యాంగులకు కేంద్రం అందించే నిధుల్లో 80 శాతం కేవలం ప్రచారానికే ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. 40 నుంచి 60 శాతం ఉన్న దివ్యాంగులకు రూ.3వేలు, 70 నుంచి 100 శాతం ఉన్న దివ్యాంగులకు రూ.5వేలు పింఛన్లు ఇవ్వాలన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి ఎన్‌పీఆర్డీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. అనంతరం ఎన్‌పీఆర్డీ రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇచ్చిన విధంగానే 90 శాతం సబ్సిడీలపై రుణాలు ఇవ్వాలని, దివ్యాంగులను సకలాంగులు వివాహం చేసుకుంటే వారికి ప్రోత్సాహకంగా ఇచ్చే రూ.1లక్షను రూ.2 లక్షలకు పెంచాలని, అదే విధంగా దివ్యాంగులను, దివ్యాంగులే పెళ్లి చేసుకున్న వారికి కూడా అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎన్‌పీఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఎన్‌పీఆర్డీ జాతీయ ఉపాధ్యక్షుడు నాగరాజు

నిఘా నీడలో జిన్నారం

- పోలీసులు, పీసీబీ ఆధ్వర్యంలో వందశాతం సీసీ కెమెరాల ఏర్పాటు
- కాలుష్య సమస్య పరిష్కారానికి, నేరాల నియంత్రణకు చర్యలు



జిన్నారంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు

జిన్నారం: మండలం అంతా ఇక పూర్తి స్థాయిలో సీసీ కెమెరాల నిఘాలో ఉండనుందిచ ఓ వైపు పోలీసులు తమ పరిధిలోని గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు పూర్తి చేయగా.. పారిశ్రామిక వాడలలో పీసీబీ వీటిని ఏర్పాటు కోసం చర్యలు చేపట్టింది. నేరాల నియంత్రణ, శాంతిభద్రతల రక్షణలో మూడో కన్ను పాత్ర అనివార్యమైన తరుణంలో జిన్నారం పోలీసులు వంద శాతం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రశంసలు పొందుతున్నారు. జిన్నారం సర్కిల్ పరిధిలోని గుమ్మడిదల, హత్నూర, జిన్నారం పీఎస్‌లు ఉన్నాయి. జిన్నారం పీఎస్ పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలు, వాటి పరిధిలోని గ్రామాల్లో వందశాతం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఇతర పీఎస్‌ల పరిధిల్లోనూ దాదాపుగా పూర్తి చేస్తున్నారు. ఇలా ఓ పీఎస్ పరిధిలోని అన్ని గ్రామాలలో పూర్తిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం మొదటిదిగా భావిస్తున్నారు.

కెమెరా కన్ను పోలీసులకు దన్ను

నిత్యం అన్ని చోట్ల నిఘా ఏ వ్యవస్థకు సాధ్యం కాదు.. కానీ సీసీ కెమెరాలు వచ్చాక పోలీస్ శాఖలో నేరగాళ్ల ఆచూకీ, నేరాల ఆధారాలు సేకరించడం చాలా సులభంగా మారింది. ఇందుకు మండల పరిధిలో ఇటీవల వెలుగు చేసిన ఓ హత్య కేసే నిదర్శనం. మండలంలోని నల్తూరులో జూలై 13న ఓ గొర్రెల కాపరిని దుండగులు హత్య చేసి పరారీ అయ్యారు. హత్యకు ముందు రోజు జిన్నారం ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ లక్ష్మీపతిగూడెం గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించగా.. హత్య చేసిన దుండగులు పారిపోయో వాహనం దృశ్యాలు వాటిలో నమోదయ్యాయి. విచారణ చేపట్టిన 24 గంటల్లోనే హంతకులు దొరికారు. ఇది చాలు సీసీ కెమెరాల ఏర్పాటుతో కలిగే ప్రయోజనం చెప్పడానికి. ఇంకే ముంది పీఎస్ పరిధిలోని అన్ని గ్రామాల్లో సీసీల ఏర్పాటుకు పోలీసులు ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, దాతల సహకారంతో అంతటా వీటిని ఏర్పాటు చేశారు.

ఇక పీసీబీ వంతు

మండల పారిశ్రామిక వాడలలో నిత్యం కాలుష్య సమస్యలతో కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ) అధికారులకు సమస్యలు తప్పడం లేదు. నిత్యం ఏదో చోట వ్యర్థాల పారవేత, ట్యాంకర్ల ద్వారా అక్రమంగా తరలింపు, వాయు కాలుష్య సమస్యలు సవాల్‌గా మారాయి. వీటి నియంత్రణ, అక్రమార్కులను గుర్తించేందుకు సీసీ కెమెరాల ఏర్పాటు చేపట్టాలని పీసీబీ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఇటీవలే గడ్డపోతారం, ఖాజీపల్లి ప్రాంత పరిశ్రమల ప్రతినిధులతో ఓ సమావేశం ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు ఏర్పాటు, చెక్ పోస్టులతో కాలుష్య సమస్యలకు చెక్ పెట్టాలనే కార్యాచరణ చేపట్టారు. ఇందులో భాగంగా పారిశ్రామిక వాడలలో 60 వరకు సీసీ కెమెరాలు, 5చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని, ఓ నాలుగు పెద్ద పరిశ్రమలకు బాధ్యతలు అప్పగించారు. దీంతో నిత్యం అక్రమంగా ప్రవేశించే వాహనాలు, రాత్రివేళలో వ్యర్థాలను తరలించే ట్యాంకర్ల ఆటలు సాగవని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళలో సైతం వాహనాలు, వాటి నెంబర్‌లను నమోదు చేసే హై రెజల్యూషన్ సామర్థ్యమున్న కెమెరాలు ఏర్పాటు కోసం పీసీబీ చర్యలు తీసుకున్నది. దీంతో దశాబ్దాలుగా నెలకొన్న అక్రమ సంస్కృతికి అడ్డుకట్ట పడనుంది. ఇలా మండలంలో రెండు శాఖల పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల అదుపు, కాలుష్య సమస్యలకు కొంత వరకు పరిష్కారం కానుంది.

సీసీ కెమెరాలతో పటిష్ట నిఘా



జిన్నారం సర్కిల్ పరిధిలోని అన్ని పీఎస్‌ల పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటులో పటిష్ట నిఘా ఉంది. జిన్నారం పరిధిలో అన్ని గ్రామాలలో వంద శాతం వీటిని ఏర్పాటు చేశాం. నిరంతర శాంతి భద్రతల రక్షణకు సీసీల సహకారంతో పని చేస్తాం.

- వెంకటేశం, సీఐ, జిన్నారం

అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు



జిన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో వంద శాతం సీసీ కెమెరాల ఏర్పాటు చేశాం. అవసరాల మేరకు మరి కొన్నింటిని ఏర్పాటు చేస్తాం. వంద శాతం సీసీ కెమెరాలు కలిగిన పీఎస్‌గా జిన్నారానికి పేరు వచ్చింది.

- శ్రీనివాస్‌గౌడ్, ఎస్ఐ, జిన్నారం

ప్రజావాణికి వినతుల వెల్లువ

- పలు సమస్యలపై అర్జీలు ఇచ్చిన బాధితులు
- ప్రజల నుంచి వినతులు స్వీకరించిన కలెక్టర్ మాణిక్కరాజ్ కన్నన్



బాధితుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ మాణిక్కరాజ్ కన్నన్

సంగారెడ్డి రూరల్ : ప్రజావాణి కార్యక్రమానికి బాధితులు తరలి వచ్చారు. సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్‌లో కార్యక్రమం నిర్వహించారు. బాధితుల నుంచి జిల్లా కలెక్టర్ మాణిక్యరాజ్ కన్నన్ వినతి పత్రాలు స్వీకరించారు. సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ఈ విధంగా ఉన్నాయి.

ఉద్యోగమిచ్చి ఆదుకోండి

- ఆత్మహత్య చేసుకున్న చలపతిరావు భార్య స్వాతి

- భూమికి సంబంధించి పరిహారం కోసం కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరిగి సమస్య పరిష్కారం కాకపోవడంతో మనస్థాపంతో ఫసల్‌వాది గ్రామానికి చెందిన రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన తెలిసిందే. తమ ఇంటి పెద్ద ఆత్మహత్య చేసుకోవడంతో తమ కుటుంబం గడవడం కష్టంగా మారిందని, తనకు ఏదైనా ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని మృతుడు వెంకటచలపతిరావు భార్య స్వాతి కలెక్టర్‌ను కోరారు. కాగా వెంకటచలపతిరావు కుటుంబానికి పరిహారం అందించి న్యాయం చేయాలని బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు రాఘవచారి, సంగారెడ్డి మండలాధ్యక్షుడు రమేశ్‌రావు, సంఘం ప్రధాన కార్యదర్శి విజయ్ భాస్కర్ రావు, కోశాధికారి సత్యనారాయణ, మహేందర్‌రావు, వసంత్‌రావు, జాషి కిషణ్ మురాజ్, వెంకట్ రావు కలెక్టర్‌ను కోరారు.
- డిగ్రీ పూర్తి చేసిన తనకు బ్యాక్‌లాగ్ పోస్టుల్లో ఏదైనా ఉద్యోగమివ్వాలని జహీరాబాద్ మండలం సత్వార్ గ్రామానికి చెందిన దివ్యాంగుడు శ్రీనివాస్ ఆర్జీ ఇచ్చారు.
- విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా ఎంఈఓ కార్యాలయంలోనే ఉంటున్న ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు నాగరాజుపై చర్యలు తీసుకోవాలని జహీరాబాద్ డివిజన్ మొగుడంపల్లి మండలం రాంపల్లి తండా నివాసి ఎండీ చాంద్‌పాష ఫిర్యాదు చేశారు.
- తమ గ్రామంలో పోస్టాఫీస్ లేకపోవడంతో దివ్యాంగులు పింఛన్లు తీసుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కల్హేర్ మండలం మసన్‌పల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు సంగమేశ్వర్ అర్జీ ఇచ్చారు. పోస్టాఫీస్ ఏర్పాటు చేయాలని కోరారు.
- మూడు నెలలుగా సుమారు 30 మంది వితంతు, వృద్ధాప్య, దివ్యాంగుల పింఛన్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని మనూర్ మండలం బోరంచ గ్రామానికి చెందిన దివ్యాంగుడు ఇస్మాయిల్ ఫిర్యాదు చేశారు.
- సదాశివపేట మండలం మద్దికుంట గ్రామంలో తమ వారసత్వ భూమి ఉందని తమ తండ్రి మృతి చెందడంతో పౌతి మార్పులు చేసి తన పేరున మార్చాలని అధికారులను కోరినా పట్టించుకోవడం లేదని ఎండీ అస్లం ఫిర్యాదు చేశారు.
- ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో పనిచేస్తున్న అతిథి అధ్యాపకుల గౌరవవేతనాన్ని రూ.100 నుంచి రూ.500 వరకు పెంచాలని అధ్యాపకులు వెంకటేశంతో పాటు తదితరులు కోరారు.
- తాను ఎలాంటి పని చేసే స్థితిలో లేనని తనకు వృద్ధాప్య పింఛన్ ఇప్పించాలని సంగారెడ్డి మండలం చింతల్‌పల్లి గ్రామానికి చెందిన శర్ఫోద్దీన్ కోరారు.
- తాము 2009లో రాజీవ్ గృహకల్ప కోసం రూ.49 వేలు కట్టామని అయినా తమకు ఇంత వరకు ఇళ్లు మంజూరు చేయలేదని సంగారెడ్డి పట్టణానికి చెందిన మంజుల, శశికళ, విజయలతో పాటు మరో పది మంది ఫిర్యాదు చేశారు.
- తనకు సంబంధించిన (సర్వే నంబర్ 371లో 1.20 ఎకరాలు, సర్వే నంబర్ 2 లో 34 గుంటలు) భూమిని గ్రామానికి చెందిన 12 మంది ఆక్రమించుకుని ఇళ్లు నిర్మించుకున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామానికి చెందిన నవాజ్‌రెడ్డి ఫిర్యాదు చేశారు.
- సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రిలో తాను ప్రసవించినా ఇంతవరకు కేసీఆర్ కిట్ ఇవ్వలేదు, డబ్బులు కూడా ఇవ్వలేదని రేగోడ్ మండలం దోనపల్లి తండాకు చెందిన సరూపబాయి ఫిర్యాదు చేశారు.
- తనకు గత ప్రభుత్వంలో పింఛన్ వచ్చేదని, టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పింఛన్ తొలగించారని సంగారెడ్డి ఇంద్రాకాలనీకి చెందిన వృద్ధుడు కృష్ణ ఫిర్యాదు చేశారు.
- సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) నాయకులు సయ్యద్ సాబేర్ ఆలి, సత్యనారాయణ, ముజీబ్ ఆలి, భూమి శ్రీనివాస్, లక్ష్మయ్యయాదవ్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.
- తమ గ్రామానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని కల్హేర్ మండలం మాసాన్‌పల్లికి చెందిన గ్రామస్థులు అర్జీ ఇచ్చారు.
- ఉపాధి నిమిత్తం కుట్టు మిషన్లు మంజూరు చేయాలని సదాశివపేట, పటాన్‌చెరు మండలాలకు చెందిన మహిళలు సిద్దమ్మ, లక్ష్మి, రమాతో పాటు మరో 13 మంది అర్జీ ఇచ్చారు. బాధితుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. డీఆర్ఓ రఘురాంరెడ్డి పాల్గొన్నారు.

ఎస్పీని ఆశ్రయించిన ప్రేమ జంట

ప్రేమించిన వ్యక్తితో వివాహం చేసేందుకు తమ తల్లిదండ్రులు నిరాకరించడంతో గుడిలో పెళ్లి చేసుకున్నానని, ఈ విషయం తెలిసి తన తల్లిదండ్రులు తమను వేరుచేసేందుకు ప్రయత్నిస్తున్నారని పుల్కల్ మండలానికి చెందిన ఓ మహిళ ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డిని ఆశ్రయించారు. సంగారెడ్డి ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో బాధితులు సమస్యలపై ఎస్పీకి ఫిర్యాదు అందజేశారు. వాటిలో కొన్ని ఈ విధంగా ఉన్నాయి. అదనపు కట్నం తేవాలని ఇంటిలోంచి గెంటివేసిన తన భర్తపై చర్యలు తీసుకుని జహీరాబాద్ మండలానికి చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేశారు. తమకు సంబంధించిన స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి మండలానికి చెందిన బాధితులు ఫిర్యాదు చేశారు. తన భర్త పేరుపై 1994లో కొండాపూర్ మండలం మల్కాపూర్ చింతల్ సమీపంలో 300 గజాల స్థలాన్ని కొన్నామని, ఆ స్థలంలో 2011లో అనుమతులు పొంది రెండు షటర్లు నిర్మించామని కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నించగా కోర్టులో కేసువేయగా తీర్పు కూడా తమకే అనుకూలంగా వచ్చిందన్నారు. అయినా తమని ఆక్రమించిన వారు తరచూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఎస్పీకి బాధితులు ఫిర్యాదు చేశారు.

ఓపెన్‌స్కూల్ ద్వారా మళ్లీ చదువుకునే అవకాశం

- కలెక్టర్ మాణిక్కరాజ్‌కన్నన్



ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్

సంగారెడ్డి అర్బన్ : ఓపెన్‌స్కూల్ ద్వారా మధ్యలో చదువు ఆపేసినవారు మళ్లీ చదువుకోవొచ్చని జిల్లా కలెక్టర్ మాణిక్యరాజ్‌కన్నన్ అన్నారు. ఓపెన్‌స్కూల్ పదోతరగతి, ఇంటర్మీడియట్ కోర్సుల ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ ర్యాలీని సోమవారం కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ మాణిక్యరాజ్ కన్నన్ ప్రారంభించి మాట్లాడారు. ఎంతో మంది చదువును తిరిగి కొనసాగించి ఉద్యోగాలను ఇతర ఉపాధి అవకాశాలను పొందుతున్నారన్నారు. సంగారెడ్డి జిల్లా డీఈవో విజయకుమారి, మెదక్ జిల్లా డీఈవో సరోజనిదేవీ, రాష్ట్ర ఓపెన్‌స్కూల్ కో ఆర్డినేటర్ సునీత, జిల్లా ఓపెన్‌స్కూల్ కో ఆర్డినేటర్ వెంకటస్వామి, డీఐఈవో కిషన్, నోడల్ అధికారి లింబాజీ, ఏడీ విజయ, ఎంఈవో వెంకటనర్సింలు, డీసీఈబీ సెక్రటరీ వీరారెడ్డి, వయోజన విద్య ఏపీవో, వీసీవో పాల్గొన్నారు.

'ధ్యానంతోనే మానసిక ప్రశాంతత '



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాబూమోహన్

పుల్‌కల్ : ధ్యానంతోనే మానసిక ప్రశాంతత లభించి, సమస్యల నుంచి విముక్తులవుతారని అందోలు శాసన సభ్యుడు డాక్టర్ పల్లి బాబూమోహన్ అన్నారు. మండలంలోని సింగూరు కల్యాణ సుందర వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం పిరమిడ్ ఆధ్వర్యంలో ధ్యానయజ్ఞం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ముందుగా ప్రపంచ వ్యాప్త పిరమిడ్ ధ్యాన కేంద్రాల వ్యవస్థాపకుడు మహర్షి సుభాష్ పత్రీజీ, ఎమ్మెల్యే బాబూమోహన్, ఆయన సతీమణి ఇందిర మండలంలోని రాయిపహాడ్ గ్రామ శివారులో పిరమిడ్ ధ్యాన కేంద్రం నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్ని బాధలు ఉన్నా ధ్యానంతో వాటిని పరిష్కరించుకోవచ్చన్నారు. తర్వాత సింగూరు ప్రాజెక్టును ఎమ్మెల్యే సందర్శించారు. ఆయా కార్యక్రమాల్లో సీడీసీ డైరెక్టర్ జైపాల్‌నాయక్, టీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు గోవర్దన్, కనకారెడ్డి, ఉపాధ్యక్షుడు సంగమేశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.

మూడేళ్లలో 525 గురుకులాలు

- సర్కారు కాలేజీల్లో అడ్మిషన్లు పెరిగాయి
- రూ.325 కోట్లతో కొత్త భవనాలు
- డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి

సంగారెడ్డి టౌన్: మూడేళ్లలో 525 గురుకుల పాఠశాలలు, 57 పాలిటెక్నిక్ కళాశాలలను రాష్ట్రంలో ఏర్పాటు చేసినట్టు ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి చెప్పారు. సంగారెడ్డి మండలం ఇస్మాయిల్ ఖాన్‌పేట శివారులో రూ.5.15 కోట్లతో నిర్మించిన పాలిటెక్నిక్ కళాశాల భవనాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కడియం మాట్లాడుతూ తెలంగాణలో టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక రైతు సంక్షేమంతో పాటు విద్యా విధానంలో పెనుమార్పులు తీసుకొచ్చిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మూడేళ్లలో భారీగా గురుకుల పాఠశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేశామన్నారు. విద్యా వ్యవస్థపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడంతోనే జూనియర్ కళాశాలల్లో ఈసారి అదనంగా ప్రవేశాలు పెరిగాయన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలలు, హాస్టళ్లకు రూ.325 కోట్లతో సొంత భవనాలను నిర్మిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేద విద్యార్థికీ నాణ్యమైన విద్యను అందించాలన్నదే ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఉద్దేశ్యమన్నారు. అలాగే ప్రైవేట్ విద్యా సంస్థల్లో 60శాతం మాత్రమే సీట్లు భర్తీ అయితే ప్రభుత్వ విద్యాసంస్థల్లో 95శాతం పూర్తయినట్టు తెలిపారు. రాష్ట్రంలో ప్రైవేట్‌కు దీటుగా పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. సంగారెడ్డి సమీపంలోని పాలిటెక్నిక్ కళాశాలలో వచ్చే ఏడాది నుంచి సివిల్ ఇంజనీరింగ్ కోర్సును ప్రారంభిస్తున్నట్టు కడియం వివరించారు. సీఎం కేసీఆర్ విద్యుత్ రంగంలో తెచ్చిన మార్పులతో ప్రతిపక్షాలు నోరు మెదపలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికే 24 గంటల పాటు నిరంతర విద్యుత్‌ను కొన్ని జిల్లాల్లో ప్రయోగాత్మకంగా సరఫరా చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వాల హయాంలో రైతులు కరెంటు కోసం ధర్నాలు చేసేవారనీ, ప్రస్తుతం 24గంటల కరెంటు వద్దంటూ ధర్నాలు చేస్తున్నారని చెప్పారు. 2018 నుంచి రాష్ట్రంలోని ఇంటింటికి తాగునీటిని అందించేందుకు మిషన్ భగీరథ పనులు వేగవంతం చేసినట్టు తెలిపారు. గతంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని భూకబ్జాలు, రౌడీయిజం చేసిన నాయకులు ఇప్పుడు మళ్లీ అధికారంకోసం రోడ్లెక్కి ఆందోళన చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిని ఉద్దేశించి మంత్రి వ్యాఖ్యానించారు. అనంతరం ఎంపీ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యావిధానంలో తీసుకొచ్చిన మార్పులు పేద విద్యార్థులకు వరంగా మారినట్టు తెలిపారు. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో బోధన ఉందని, అందుకే ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రభాకర్ మాట్లాడుతూ ఇస్మాయిల్‌ఖాన్‌పేట శివారులో పాలిటెక్నిక్ కళాశాల సంగారెడ్డి నియోజకవర్గానికే తలమానికంగా నిలుస్తుందన్నారు. ఈ కళాశాలకు రోడ్డు లేనందున సీసీ రోడ్లు, ప్రహరీ, బాలికల వసతి గృహ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫర్నిచర్ కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించాలని డిప్యూటీ సీఎంను ఎమ్మెల్యే చింతా కోరారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ రాజమణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పట్లోళ్ల నరహరిరెడ్డి, సీడీసీ చైర్మన్ శంకరి విజయేందర్ రెడ్డి, జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మనోహర్ గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఆరుట్ల రాంరెడ్డి, ఏఎంసీ చైర్మన్ కొండల్‌రెడ్డి, డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, మందుల శివలక్ష్మి, టీఆర్ఎస్ నాయకులు చిల్వేరి ప్రభాకర్, ఆర్.వెంకటేశ్వర్లు, అశోక్, పెరుమాళ్ల నర్సింలు, మోహన్ నాయక్, రాజేందర్ నాయక్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కడియం శ్రీహరి, చిత్రంలో ఎంపీ, ఎమ్మెల్యే

బురదలో పరుగులు

సంగారెడ్డి టౌన్: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు కిలోమీటర్ మేర బురదమయమైన రోడ్డులో పరుగులు పెట్టాల్సి వచ్చింది. సంగారెడ్డి మండలం ఇస్మాయిల్‌ఖాన్‌పేట శివారులో ప్రధాన రహదారికి కిలోమీటర్ దూరంలో రూ.5.15 కోట్ల వ్యయంతో పాలిటెక్నిక్ కళాశాలను నిర్మించారు. ఈ భవనాన్ని ప్రారంభించేందుకు ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ రాజమణి, ఎమ్మెల్యే ప్రభాకర్ హాజరయ్యారు. ప్రధాన రహదారి నుంచి కళాశాల భవనం వరకు ఉన్న మట్టి రోడ్డు ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి బురదమయంగా మారింది. దీంతో నడవడానికి కూడా వీలు లేకపోవడంతో డిప్యూటీ సీఎం, ఎంపీ, జడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే తదితరులు ఓపెన్ టాప్ వాహనంలో వెళ్లారు. మరికొందరు నాయకులు, కార్యకర్తలు, మీడియా ప్రతినిధులు రెండు ట్రాక్టర్లపై వెళ్లారు. ఇతర నాయకులు, కార్యకర్తలు అధికారులు బురదలోనే పరుగులు పెట్టాల్సి వచ్చింది. ఈ రోడ్డు దుస్థితిని ప్రత్యక్షంగా చూసిన డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.70 లక్షలు, కళాశాల ప్రహరీకి రూ.70 లక్షలను రెండ్రోజుల్లో మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

డిప్యూటీ సీఎం వాహనాన్ని అడ్డుకున్న సర్పంచ్ భర్త

పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభోత్సవానికి హాజరైన ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి వాహనాన్ని సర్పంచ్ పూజ భర్త నాగరాజు అడ్డుకోవడం చర్చనీయాంశంగా మారింది. ప్రొటోకాల్ ప్రకారం కళాశాల ప్రారంభోత్సవానికి సర్పంచ్‌ను ఆహ్వానించకుండా అవమానపర్చారని నాగరాజు ఆందోళనకు దిగారు. కళాశాలను ప్రారంభించి తిరిగి వస్తున్న ఉప ముఖ్యమంత్రి వాహనానికి అడ్డంగా సర్పంచ్ భర్త పడుకోవడంతో అప్రమత్తమైన పోలీసులు వెంటనే అతడిని పక్కకు తీసుకెళ్లారు.



బురద రోడ్డులో పరుగులు తీస్తున్న జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మనోహర్‌గౌడ్, డీఎస్పీ తిరుపతన్న

జిల్లాలో భారీ వర్షం

- నీట మునిగిన పంటలు
- పత్తి, పెసర, చెరకు నష్టం
- ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి)

జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆదివారం రాత్రి, సోమవారం కురిసిన ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలకు ప్రాజెక్టులు, చెరువుల్లోకి భారీగా వరద నీరు చేరింది. పంటలు నీట మునిగాయి. నల్లవాగు ప్రాజెక్టు పొంగి పొర్లుతోంది. సింగూర్ ప్రాజెక్టులోకి సోమవారం 7,093 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరింది. దాంతో సింగూర్ ప్రాజెక్టులో నీటి మట్టం 20.366 టీఎంసీలకు చేరింది. ఖేడ్ మండలం గంగాపూర్, లింగాపూర్ ప్రాజెక్టులు అలుగు పారుతున్నాయి. కమలాపూర్ ప్రాజెక్టులోకి పుష్కలంగా నీరు చేరింది. వీటికి తోడు చెరువులు, కుంటల్లోకి కూడా భారీగా వరద నీరు చేరుతున్నది. వర్షాలతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతున్నా, ఎడతెరపి లేకుండా కురుస్తుండడంతో పంటలు దెబ్బతింటాయన్న ఆందోళన వెంటాడుతోంది. పత్తి, పెసర, చెరకు తదితర పంటలకు నష్టం వాటిల్లుతుందని వాపోతున్నారు. జహీరాబాద్ డివిజన్‌లోని కోహీర్, ఝరాసంగం, రాయికోడ్, న్యాల్‌కల్, మొగుడంపల్లి, జహీరాబాద్ మండలాల్లో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంట పొలాలతో పాటు చెరువలు, లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ఈ వర్షాలకు ఝరాసంగం మండలంజీర్లపల్లి-బోరెగావ్ గ్రామాల మధ్య నిర్మించిన రోడ్డు వరద తాకిడికి కొట్టుకుపోయింది. ఇక ఝరాసంగంలో అత్యధికంగా 5.32 సెం.మీ. వర్షం కురిసింది. ఇతర ప్రాంతాల్లో ఓ మోస్తరు కురిసింది.

వ్యవసాయానికి మొదటి ప్రాధాన్యం

వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

న్యాల్‌కల్: పోరాడి సాధించుకున్న తెలంగాణలో రైతులు అభివృద్ధి చెందాలని వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం న్యాల్‌కల్ మండలంలోని బసంతాపూర్-మామిడ్గి గ్రామాల శివారులోని ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ వ్యవసాయ పరిశోధన కేంద్రంలోని వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో రూ.1.60కోట్లతో బాలుర, బాలికల వసతి గృహాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఏర్పాటు తరువాత వ్యవసాయ రంగానికి మొదటి ప్రాధాన్యమివ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగా కొత్త వ్యవసాయ డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థులను బోధించేందుకు పూర్తిస్థాయిలో అధ్యాపకులను నియమించినట్టు తెలిపారు. బాన్సువాడలో ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ కళాశాలను ఏర్పాటు చేశామన్నారు. దేశంలో కేవలం ఇలాంటివి 13 కళాశాలలే ఉన్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు వంద శాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలను అందజేస్తున్నట్టు తెలిపారు. బీసీలకు ఇతరులకు 90శాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలను ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వాలు రెండున్నర ఎకరాలకు మాత్రమే సబ్సిడీపై డ్రిప్ అందజేయగా ప్రస్తుతం 12.5ఎకరాల వరకు మంజూరు చేస్తున్నామని మంత్రి తెలిపారు. వచ్చే ఖరీఫ్ నుంచి రైతులకు ఎకరాకు 4వేల చొప్పున ఆర్థిక సాయం ప్రభుత్వమే ఇస్తుందన్నారు. రూ.1.50 కోట్ల చెరకు కోత యంత్రాలను 50శాతం సబ్సిడీపై రైతులకు ఇస్తున్నట్టు తెలిపారు. గతంలో 1,112 ఏఈవో ఉద్యోగులుండగా తెలంగాణ ఏర్పాటయ్యాక 1,526 పెరిగినట్టు చెప్పారు. 5వేల ఎకరాలకు ఒక ఏఈవోను నియమిస్తున్నట్టు వివరించారు. వ్యవసాయ రంగంలో యంత్రాలను వినియోగించి, కొత్త వంగడాలతో అధిక దిగుబడులను సాధించాలన్నారు. విద్యార్థులు ప్రతిభను కనబర్చి మెరిట్ సాధిస్తే తమ వద్దకే ఉద్యోగాలు వెత్తుకుంటూ వస్తాయన్నారు. సమన్వయ సమితి ద్వారా రైతు సంఘాలను ఏర్పాటు చేసి, అందులో 1/3 వంతు మహిళలకు ప్రాధాన్యమిస్తామన్నారు. ఏఈవో పరిధిలో రూ.15 లక్షలతో కార్యాలయాన్ని నిర్మిస్తామని శ్రీనివాస్‌రెడ్డి వివరించారు. ఎమ్మెల్యే గీతారెడ్డి మాట్లాడుతూ తాను మంత్రిగా 2010లో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేయించినట్టు తెలిపారు. వసతి గృహాలు, కళాశాల భవన నిర్మాణానికి 2012-13లో రూ.2కోట్లను మంజూరు చేసినట్టు తెలిపారు. రూ.1.60కోట్లతో వసతి గృహాలను నిర్మించామన్నారు. మిగతా రూ.40లక్షలతో కళాశాల భవనంతోపాటు పాలిటెక్నిక్ కళాశాల 90ఎకరాలు విస్తీర్ణంలో ఉందని, విద్యార్థుల కోసం కొత్త అగ్రికల్చర్ బీఎస్సీ కళాశాలను మంజూరు చేస్తే బాగుంటుందన్నారు. ఎమ్మెల్సీ ఎండీ ఫరీదుద్దీన్ మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంత రైతులు వర్షాలపై ఆధారపడి పంటల సాగు చేస్తున్నారని, ఇక్కడి రైతులకు డ్రిప్, స్ప్రింకర్లను అధిక శాతం మంజూరు చేయాలని మంత్రిని కోరారు. జహీరాబాద్ వ్యవసాయ గిడ్డంగి శిథిలావస్థకు చేరిందని, దాన్ని స్థానంలో కొత్త ఏడీఏ కార్యాలయాన్ని నిర్మించాలని కోరారు. అనంతరం మంత్రి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు కళాశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో వైస్ చాన్స్‌లర్ ప్రవీణ్‌రావు, లక్ష్మారెడ్డి, ఉమాకాంత్ పాటిల్, ఎంపీపీ అధ్యక్షురాలు కమలాబాయి, టీఆర్ఎస్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు రవీందర్, శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు పాండురంగారెడ్డి, రాణెమ్మ, శాస్త్రవేత్తలు విజయ్‌కుమార్, హిమబిందు, నాయకులు, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి, గీతారెడ్డి, ఫరీదుద్దీన్

ఇక నుంచి రైతే రాజు

- వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

కంది: రైతును రాజుగా చేసేందుకు ప్రభుత్వం సమన్వయ సమితులకు శ్రీకారం చుట్టినట్టు వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కందిలోని వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో రూ.7.5 కోట్లతో నిర్మించిన హాస్టల్ భవనాలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడారు. రైతులను సంఘటితం చేసి సమన్వయ సమితులను గ్రామం నుంచి రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి గ్రామ సమితికి 15 మంది, మండల, జిల్లా సమితిల్లో 24మంది చొప్పున, రాష్ట్ర సమితిలో 42మంది సభ్యులు ఉంటారన్నారు. మండల స్థాయిలో ఎమ్మెల్యేలు, జిల్లా స్థాయిలో మంత్రి పర్యవేక్షణ ఉంటుందన్నారు. పంటలు పండించే రైతులే సమితిలో సభ్యులుగా ఉంటారన్నారు. దేశంలోనే మొదటిసారి రైతులను నామినేటెడ్ పద్ధతిలో ఎన్నుకోనున్నట్టు పోచారం వెల్లడించారు. ఎమ్మెల్యే ప్రభాకర్ మాట్లాడుతూ 280మంది విద్యార్థులకు గదులు సరిపోవని మరో రూ.7.5 కోట్లతో మొదటి అంతస్థు నిర్మాణానికి నిధులివ్వాలని మంత్రిని కోరగా, ప్రతిపాదనలు పంపితే మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో శ్రీనివాస్‌రెడ్డి ముచ్చటించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ రాజమణి, ఆగ్రో చైర్మన్ లింగంపల్లి కిషన్‌రావు, ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి, వర్శిటీ వైస్ చాన్స్‌లర్ ప్రవీణ్‌రావు, జేసీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ గోవర్ధన్, జడ్పీటీసీ మనోహర్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి, సీడీసీ చైర్మన్ విజయేందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కొండల్ రెడ్డి, సర్పంచ్ ఉమారాణి, ఎంపీటీసీ క్రిష్ణాగౌడ్, డీన్ మనోజ్‌కుమార్, టీఆర్ఎస్ నేతలు ప్రభాకర్, అశోక్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



హాస్టల్ భవనాన్ని ప్రారంభించిన మంత్రి, చిత్రంలో రాజమణి, 'చింతా'

సినిమాలు

పటాన్‌చెరు

ఎస్ఎస్‌వీ	జయ జానకి నాయక
రుక్మిణి	అర్జున్‌రెడ్డి

రామచంద్రాపురం

సంగీత	జయ జానకి నాయక
జ్యోతి	ఫిదా

సదాశివపేట

జ్యోతి	లై
మహేశ్వరి	అర్జున్‌రెడ్డి

బొల్లారం

జ్యోతి	అర్జున్‌రెడ్డి

సంగారెడ్డి

నటరాజ్	జయ జానకి నాయక
రుక్మిణి	నేనేరాజు నేనే మంత్రి
సితార	అర్జున్‌రెడ్డి

జోగిపేట

శ్రీవెంకటేశ్వర	లై

చక్కటి ఆధ్యాత్మిక కేంద్రంగా బీరంగూడ

• మెదక్ ఎమ్మెల్సీ వి.భూపాల్‌రెడ్డి



గెస్ట్‌హౌజ్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న భూపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: మెదక్ ఎమ్మెల్సీ వి.భూపాల్‌రెడ్డి తన వ్యక్తిగత నిధులతో బీరంగూడ మల్లిఖార్జున ఆలయం వద్ద నిర్మిస్తున్న గెస్ట్‌హౌజ్‌కు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవతుడికి సేవ చేయాలన్న దృక్పథంతో వ్యక్తిగత నిధులతో ఆధునిక గెస్ట్‌హౌజ్ నిర్మాణానికి ముందడుగు వేశానన్నారు. ఎంతో మహిమాన్వితమైన భ్రమరాంబా మల్లిఖార్జునస్వామి ఆలయం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బీరంగూడాను చక్కని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఆలయ కమిటీకి అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఏనుగు నర్సింహారెడ్డి, ఎంపీటీసీలు కొల్లూరుమల్లేష్, అనిల్, ఎండి.యూనుస్, కవితశ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నందారం నర్సింహగౌడ్, ఆలయ ఈవో ఉదయభాస్కర్, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ తులసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో 'డాకూరు'కు ద్వితీయ స్థానం



ద్వితీయ బహుమతి పొందిన విద్యార్థినులతో ఉపాధ్యాయులు

జోగిపేట: డాకూరు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు జిల్లా స్థాయి పోటీల్లో ద్వితీయస్థానంలో నిలిచారు. సంగారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి గణిత క్విజ్ పోటీల్లో డాకూరు ఉన్నత పాఠశాలకు చెందిన శైలజ, రేఖ (7వ తరగతి), కల్పన, స్రవంతి (6వ తరగతి) పాల్గొని ద్వితీయ స్థానంలో నిలచి రూ.6 వేల నగదు బహుమతిని పొందారు. విద్యార్థినులతో పాటు వారికి శిక్షణనిచ్చిన ఉపాధ్యాయుడు చంద్రశేఖర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శేరి నాగేశ్వర్ రావు, ఎంఈవో బండి కృష్ణ, సర్పంచ్ శంకరయ్య, ఎస్ఎంసీ చైర్మన్ పద్మారావు, ఎంపీటీసీ సభ్యుడు రమేశ్ గౌడ్ అభినందించారు.

'బల్దియా'ను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలి

• సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కే. రాజయ్య

జోగిపేట: అందోలు-జోగిపేట నగర పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వోదోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కే. రాజయ్య డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన నగర పంచాయతీ కార్మికుల సమావేశంలో మాట్లాడుతూ కొన్ని ఏళ్ళుగా పనిచేస్తున్నా వారిని కేవలం తాత్కాలిక కార్మికులుగానే గుర్తించి పనిచేయించుకుంటున్న ప్రభుత్వం వారిని రెగ్యులరైజ్ మాత్రం చేయడం లేదని విమర్శించారు. తక్షణమే వారిని రెగ్యులరైజ్ చేయాలని, లేనట్లైతే ఈనెల 29 నుంచి సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి మొగులయ్య, కార్మికులు లక్ష్మణ్, విష్ణు, కృష్ణ, శశి కుమార్, శ్రీనివాస్, చిన్నా పాల్గొన్నారు.

'సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి'

అల్లాదుర్గం : సీపీఎస్ విధా నాన్ని రద్దుచేస్తూ పాతపెన్షన్ విధానాన్ని అమలుచేయాలని సెప్టెం బర్1న తలపెట్టిన సాముహిక సెలవులను సాధారణ సెలవుగా మార్చాలని కోరుతూ అల్లాదుర్గం మండల పంచాయతీ కార్యదర్శులు సోమవారం స్థానిక ఎంపీడీవో విద్యాసాగర్ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్య. దర్శులు నారాయణ, రాకేష్, సత్యనారాయణ, మంజ్రేకర్, వీరబాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతు అభ్యున్నతికి చదువు ఉపయోగపడాలి

• అందోలు ఎమ్మెల్యే బాబూమోహన్

జోగిపేట: విద్యార్థులు తాము చదువుకున్న చదువును పేద రైతుకు, గ్రామీణ ప్రాంతాల వారి అభ్యున్నతికి ఉపయోగించాలని ఎమ్మెల్యే బాబూమోహన్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని సంగుపేట వద్ద 25 ఎకరాల ప్రాంగణంలో రూ. 1.90 కోట్ల నిధులతో నిర్మించిన వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలకు నూతన భవనాన్ని బాబూమోహన్ గుమ్మడి కాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యంగా వ్యవసాయ రంగంలో కీలకమైన వ్యవసాయ విస్తీర్ణాధికారులు (ఏఈవో) పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులేనంటూ, రైతులకు ఉపయోగపడేవిధ ంగా నూతన టెక్నాలజీని, వ్యవసాయపరికరాలను, రూపొందించాలన్నారు. రైతులకు లాభం చేకూర్చే నూతన వంగడాలను రూపొందించే పని కూడా విద్యార్థులదేనంటూ, ఆ దిశగా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ సుకృత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ సిద్దన్నపాటిల్, ఏఎంసీ చైర్మన్లు డీ.బీ.నాగభూషణం(జోగిపేట), యేసయ్య (రాయికోడ్), కమ్రొద్దీన్ (వట్‌పల్లి), ఆత్మ కమిటీ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, ఎంపీపీ విజయలక్ష్మి వెంకటేశం(అందోలు), మమత శ్రీశైలం (రేగోడ్), చేనేత సంఘం చైర్మన్ వర్కల అశోక్, సీడీసీ డైరెక్టర్ జైపాల్ నాయక్, అందోలు, ఎంపీపీ ఉపాధ్యక్షుడు రమేశ్, ఎంపీటీసీ సుధాకర్ గౌడ్, వెంకట క్రిష్ణారెడ్డి, సంగమేశ్వర్, కౌన్సిలర్లు అల్లె శ్రీకాంత్, భవానీ నాగరత్నం గౌడ్, పిట్ల లక్ష్మణ్, సర్పంచులు మాణెమ్మ, శంకరయ్య, కాళిదాస్ గౌడ్, బీరప్ప, డీసీసీబీ వైస్ చైర్మన్ జయపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షుడు లింగాగౌడ్, టీఆర్ఎస్ మండల పార్టీల అధ్యక్షులు సుభాష్ రావు(అల్లాదుర్గం), గోవర్ధన్(పుల్కల్), యూసుఫ్(టేక్మాల్), నాయకులు చాపల వెకంటేశం, సార శ్రీధర్, ప్రవీణ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, గంగాధర్, కమలమ్మ, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బాబూమోహన్

మట్టి వినాయకుడితో నవరాత్రి ఉత్సవాలు

పటాన్‌చెరు: పట్టణంలోని సింఫనీహోమ్స్ కాలనీ వాసులు పలువురికి ఆదర్శంగా నిలిచేలా కేవలం మట్టితో తయారు చేసిన భారీ విగ్రహాన్ని నవరాత్రి మండపంలో ప్రతిష్టించి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహిస్తున్నారు. ఎకో ఫ్రెండ్లీ విఘ్నేష్ పేరుతో ఏర్పాటు చేసిన ఐదున్నర అడుగుల ఎత్తు ఉన్న వినాయకుడు పలువురిని ఆకర్శిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా రుద్రాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు సుధీర్‌మిట్టల్, రాకేష్‌రెడ్డి, జగదీష్, సుధాకర్‌శర్మ, ఎస్.సుధాకర్, గౌతం, మీసాలశ్రీనివాస్, నవీన్‌రెడ్డి, రాంశుక్ల, నరేష్, అమర్‌నాథ్, కల్యాణి, సురేష్, ఉమాకాంత్, రామారావు, రాఘవేందర్‌రావు, సాకాలసుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

గడ్డపోతారంలో

జిన్నారం: గడ్డపోతారంలో పుల్లిగిల్లా ఫౌండేషన్ తరుపున ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద సోమవారం మాజీ సర్పంచ్ ప్రకాశంచారి, స్థానిక నాయకులు పూజలు నిర్వహించారు.

గుమ్మడిదలలో

గుమ్మడిదల: బొంతపల్లిలోని వీరభద్రనగర్‌లోని వినాయక మండపం వద్ద సోమవారం బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గిద్దె రాజు పూజలు నిర్వహించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురభి కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.



మట్టివినాయకుడిని ప్రతిష్టించిన పటాన్‌చెరులోని సింఫనీహోమ్స్ కాలనీ వాసులు, జిన్నారం, బొంతపల్లిలో వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న మాజీ సర్పంచ్ ప్రకాశంచారి, గిద్దె రాజు

నంద్యాల గెలుపుపై టీడీపీ నేతల సంబురాలు

పటాన్‌చెరు: నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి విజయం సాధించడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇస్నాపూర్ ఎక్స్‌రోడ్డులో సోమవారం జడ్పీటీసీ గడీల శ్రీకాంత్‌గౌడ్ నేతృత్వంలో టపాకాయలు కాల్చి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్‌రెడ్డి, మల్లారెడ్డి, ఆంజనేయులు, సుబ్బారావు, తుకారాం, కోటి, సర్వోత్తం, దస్తగిరి, నరేష్, శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్, షకీల్, నిజామొద్దీన్‌బాబా, దశరత్, డీడీసాయి, ధన్‌రాజ్ పాల్గొన్నారు.

గుమ్మడిదలలో

గుమ్మడిదల: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భారీ విజయం సాధించడంతో సోమవారం గుమ్మడిదల పార్టీ కార్యాలయం ఆవరణలో నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మద్దుల బాల్‌రెడ్డి, నాయకులు పోచుగారి మోహన్‌రెడ్డి, సీహెచ్.సూర్యనారాయణ, శ్రావణ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రాములు గౌడ్, లక్ష్మారెడ్డి, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

జిన్నారంలో

జిన్నారం: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి విజయంతో ఆ పార్టీ నాయకులు జిన్నారంలో స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, భిక్షపతి, నర్సింలు, రతన్ తదితరులు స్వీట్లు పంపిణీ చేశారు.

'ఆక్రమణ' భూమిని కాపాడాలి

• ఎంపీటీసీ నడిపి వినిత

హత్నూర: మండల పరిధిలోని కాసాల గ్రామ శివారుల్లో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంపీటీసీ నడిపి వినిత జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఆ గ్రామ శివారుల్లోని సర్వే నెంబరు 336లో సుమారు 5 ఎకరాల భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించుకొని కడ్డీలు పాతారని వినతి పత్రంలో పేర్కొన్నారు. తాము పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కావున ఆక్రమణకు గురైన భూమిని విచారణ చేసి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని కోరారు.

ఎంపీపీ సమావేశాన్ని బహిష్కరించిన నాయకులు

పటాన్‌చెరు: ఏడాదిన్నరగా పంచాయతీలు, మండల పరిషత్తులకు నిధుల విడుదల నిలిచిపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మండల పరిషత్తు సర్వ సభ్య సమావేశాన్ని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు బహిష్కరించారు. సోమవారం పటాన్‌చెరు ఎంపీపీ శ్రీశైలంయాదవ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం ప్రారంభమైంది. ఎజెండా అంశాలపై చర్చ జరగకుండానే సమావేశానికి హాజరైన ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఏడాదిన్నరగా విడుదల కావాల్సిన టర్మ్ డిపాజిట్లు (టీడీలు) ఇవ్వకపోవడంతో పాలన పూర్తి స్థాయిలో స్థంభించిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయితీలలో ఒక్క పైసా నిధులు లేకపోవడంతో పాలన అస్తవ్యస్తమైందన్నారు. నిధుల కొరతతో పలు అభివృద్ధి పనులు మధ్యలోనే నిలిచిపోయాయయన్నారు. మండల పరిషత్తుకు సైతం నిధులు నిలిచిపోవడంతో ఎంపీటీసీలు తమ గ్రామాల్లో ఒక్క పని చేపట్టలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. నిధుల లేమితో ఉత్సవ విగ్రహాలుగా మారామని ఎంపీటీసీలు సైతం పార్టీలకు అతీతంగా ప్రభుత్వ తీరును తప్పుపట్టారు. పెద్ద ఎత్తున నిధులను మళ్లించడంతో వ్యవస్థ చిన్నాభిన్నమైందన్నారు. ఎంపీపీ అధ్యక్షుడు శ్రీశైలం సర్పంచ్‌లు, ఎంపీటీసీలను శాంతింపజేసేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. చివరకు ఎలాంటి చర్చ జరగకుండానే సమావేశాన్ని బహిష్కరించారు.

సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని ఎంపీడీవోకు వినతి

హత్నూర: కంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీం విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ మండలంలోని ఆయా గ్రామాల కార్యదర్శులు సోమవారం ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. తాము అనేక ఏళ్లుగా పని చేస్తున్న ఉద్యోగులపై ప్రభుత్వం చిన్నచూపు చూడటం సరైంది కాదన్నారు. ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శుల సంఘం జిల్లా నాయకులు భిక్షపతి, లక్ష్మీనారాయణ, మాణిక్యం, రవి, రవీందర్‌రెడ్డి, సంగీత తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు మద్యం విక్రయాలు

● సిండికేట్లుగా మారిన వ్యాపారులు ● మామూళ్ల మత్తులో అబ్కారీ శాఖ అధికారులు

కొండాపూర్: మద్యం ప్రియుల అలవాట్లను అనువుగా తీసుకొని ఇష్టానుసారంగా మద్యాన్ని అధిక ధరలకు విక్రయం జరుపుతున్నారు. కొండాపూర్ మండల కేంద్రంలోనున్న కనకదుర్గ మద్యం షాపులో బీరుబాటిల్‌పై ఎంఆర్పీ ధరకన్నా ఐదు రూపాయలు, విస్కీ, బ్రాందిలపై క్వాటర్‌కు ఐదు, ఆఫ్‌కు పది, ఫుల్‌కు 15 రూపాయల చొప్పున అధిక ధరలకు మద్యాన్ని విచ్చలవిడిగా అమ్మకాలు జరుపుతున్నారు. వచ్చే నెలలో మద్యం షాపుల నిర్వహణ గడువు పూర్తి కానుండడంతో మద్యం షాపుల యజమానులు సిండికేట్లుగా మారి ఎక్సైజ్ శాఖ అధికారులను మచ్చిక చేసుకుని ఇష్టానుసారంగా అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు. ఇదేంటని మద్యం ప్రియులు ప్రశ్నిస్తే ఇష్టం ఉంటే కొనండి లేకపోతే వెళ్లండి అని ఘాటుగా సమాధానం చెబుతున్నారు. ప్రతి రోజూ తాగే మద్యం ప్రియులు పోతే ఐదు రూపాయలు పోయాయిలే అని మద్యం కొనుక్కొని తాగక తప్పడం లేదని బహిర్గతంగా అనుకుంటున్నారు. మద్యం షాపుల వద్ద ఏర్పాటు చేసిన ధరల పట్టికలో ఎంఆర్పీ ధరలు ఉంటే అందుకు విరుద్ధంగా యథేచ్ఛగా సిండికేట్ల పేరుతో డబ్బులను దోచుకుంటున్నారు. కొండాపూర్‌లోనే కాకుండా పెద్దాపూర్, సదాశివపేట, జహీరాబాద్‌లో మామద్యం దుకాణాలు ఉన్నాయి. అక్కడ కూడా క్వాటర్‌పై ఐదు, బీర్‌పై ఐదు రూపాయల చొప్పున అధిక ధరలకు అమ్ముతున్నామని దుకాణ యాజమానులు బహిరంగంగానే సమాధానం చెబుతున్నారు. సిండికేట్ ధరలపై ఆంధ్రజ్యోతి ఎక్సైజ్ సీఐ లక్ష్మణ్‌ను బుధవారం వివరణ కోరగా తమ ఎస్‌ఐ నాగేందర్‌కు సంబంధించిన సమాచారం ఇస్తున్నామని ఆ షాప్‌పై కేసు నమోదు చేయాలని ఆదేశాలు జారి చేశామని ఆంధ్రజ్యోతికి వివరణ ఇచ్చారు. ఇప్పటికైనా అధిక ధరలకు మద్యాన్ని విక్రయించకుండా ఎంఆర్పీ ధరలకే మద్యాన్ని విక్రయించాలని మద్యం ప్రియులు కోరుతున్నారు.



కొండాపూర్‌లోని మద్యం దుకాణం

'వెల్‌నెస్' పనులను త్వరగా పూర్తి చేయాలి

● ఎమ్మెల్యే చింతా ప్రభాకర్


వెల్‌నెస్ కేంద్రం నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

సంగారెడ్డి అర్బన్: జిల్లా కేంద్ర ఆస్పత్రి వెనుక భాగంలో నిర్మిస్తున్న వెల్‌నెస్ కేంద్రం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సంగారెడ్డిలోని జిల్లా కేంద్ర ఆస్పత్రిలో కొనసాగుతున్న వెల్‌నెస్ కేంద్రం నిర్మాణ పనులను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో సంగారెడ్డి, ఆస్పత్రి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'క్విజ్' విజేతలకు బహుమతులు

సంగారెడ్డి అర్బన్: సంగారెడ్డిలోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో సోమవారం జిల్లాలోని 6,7 తరగతుల విద్యార్థులకు గణితంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతిలో నారాయణఖేడ్ విద్యార్థులు హరిచంద్ర ప్రసాద్, పల్లవి, సతీష్, వంశీవర్ధన్ రూ.10వేల నగదు బహుమతి, రెండో బహుమతిలో ఆందోల్ విద్యార్థులు శైలజ, రేఖ, స్రవంతి, కల్యాణి వీరందరూ రూ.6వేల నగదు బహుమతి, మూడో బహుమతి సిర్గాపూర్ విద్యార్థులు మానస, మచ్చేందర్, విఠల్‌రావు, శివకుమార్ వీరందరూ రూ.4వేల నగదు బహుమతి పొందారు. క్విజ్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు సెప్టెంబర్ 5న గురుపూజోత్సవం రోజున నగదు బహుమతి అందజేయనున్నట్లు డీఈవో విజయకుమారి తెలిపారు.

డీఎస్సీ ప్రకటన ఇవ్వాలంటూ వినతి

సంగారెడ్డి అర్బన్: డీఎస్సీని వెంటనే ప్రకటించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ సోమవారం డీఎస్సీ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరికి సంగారెడ్డిలోని ఐబీ వద్ద వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెన్నం అనిల్‌రెడ్డి, మహేశ్, మక్బుల్, రాములు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల మంజూరు చేయాల్సిందే

● టీజేఏసీ జిల్లా చైర్మన్ అశోక్‌కుమార్ ● కళాశాల సాధన కోసం అఖిల పక్షాల పాదయాత్ర

సంగారెడ్డి అర్బన్: సంగారెడ్డి జిల్లా కేంద్ర ఆస్పత్రికి అనుబంధంగా మెడికల్ కళాశాలను మంజూరు చేయాలని టీజేఏసీ జిల్లా చైర్మన్ వై.అశోక్‌కుమార్, కన్వీనర్ బీరయ్యయాదవ్ డిమాండ్ చేశారు. సంగారెడ్డికి మెడికల్ కళాశాల సాధనకై సోమవారం అఖిలపక్షాల ఆధ్వర్యంలో పట్టణంలో పాదయాత్ర చేపట్టారు. ఐబీ నుంచి ప్రారంభమైన పాదయాత్ర కొత్త బస్టాండ్ మీదుగా తిరిగి ఐబీ వద్ద ఉన్న అమరవీరుల స్థూపం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కళాశాల మంజూరు కోసం స్థానిక ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకుని సీఎంకు నివేదించాలని కోరారు. వెల్‌నెస్ సెంటర్‌ను ఉద్యోగుల కోసం వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే మెడికల్ కళాశాల ఏర్పాటు చేయని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ డివిజన్ అధ్యక్షుడు తుల్జారెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి జలాలోద్దీన్, సర్పంచ్‌ల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఆందోల్ క్రిష్ణ, పీఆర్‌పీఎస్ చైర్మన్ అనంతయ్య, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సురేశ్, బీసీ, ఎరుకుల, ఉపాధ్యాయ, నీలిదండు సంఘాల నాయకులు భూమిశ్రీనివాస్, లక్ష్మయ్య, సాబేర్‌అలీ, వజీర్‌బేగ్, మురళీ, మాణిక్యం, పోచయ్య, ఈశ్వర్, మల్లయ్య, కల్యాణ్, రహమాన్ తదితరులు పాల్గొన్నారు.



సంగారెడ్డిలో అఖిల పక్షాల ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

'కేజీబీవీల సమస్యలు పరిష్కరించాలి'



సంగారెడ్డి కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న దృశ్యం

సంగారెడ్డి రూరల్: కేజీబీవీలో పని చేసే టీచర్లు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు టి.లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. సంగారెడ్డి కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, 10వ పీఆర్సీకి అనుగుణంగా వేతనాలు పెంచాలని, కేజీబీవీ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేంత వరకు వారికి అండగా నిలిచి పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు, ఉపాధ్యక్షురాలు సువర్ణ, ప్రకాష్, విజయలక్ష్మి, మాదవి పాల్గొన్నారు.

గెస్ట్ ఫ్యాకల్టీ పారితోషికం పెంచాలని వినతి

సంగారెడ్డి అర్బన్: జిల్లాలోని ఆయా డిగ్రీ కళాశాలల్లో పని చేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీ పారితోషికం పెంచాలని కోరుతూ సోమవారం సంగారెడ్డికి వచ్చిన ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరికి గెస్ట్ లెక్చరర్స్ వినతిపత్రం అందజేశారు. డిగ్రీ కళాశాలల్లో తరగతులు చెబుతున్న తమకు గంటకు వంద రూపాయల నుంచి రూ.500లకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో గెస్ట్ లెక్చరర్లు రఘువరన్, అనుష, సంధ్య, శివశంకర్, మొగులయ్య, నాగరాజు, వెంకటేశం, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన తప్పనిసరి

● యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణుగోపాలకృష్ణ

సంగారెడ్డి అర్బన్: వినియోగదారుల హక్కులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కూనవేణు గోపాలకృష్ణ సూచించారు. సంగారెడ్డిలోని తారా కళాశాలలో కామర్స్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన వినియోగదారుల హక్కుల అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మార్కెట్ లో కల్తీ వస్తువుల విక్రయాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి వస్తువులు కొనుగోలు చేసిన వెంటనే రసీదు తీసుకోవడం తప్పనిసరన్నారు. ఏ దేశానికి లేని చరిత్ర భారతదేశానికి ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో తెలిసి తెలియక యువత మోసపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తారా కళాశాల ప్రిన్సిపాల్ బి.రాజేంద్రకుమార్, వైస్ ప్రిన్సిపాల్ మోహన్‌రావు, అధ్యాపకులు కరుణాకర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కూన వేణుగోపాలకృష్ణ

పీఆర్టీయూ మండల అధ్యక్షుడిగా ప్రేంకుమార్


ప్రేంకుమార్

వట్‌పల్లి: పీఆర్టీయూ వట్‌పల్లి మండల శాఖ అధ్యక్షుడిగా ప్రేంకుమార్, ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం మండలంలోని మర్వెల్లిలో పీఆర్టీయూ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ నియామకం చేశారు. ఈ నూతన కమిటీలో అసోసియేట్ అధ్యక్షుడి గా సిద్దేశ్వర్ గౌడ్, కార్యదర్శిగా నర్సింలు, మహిళా ఉపాధ్యక్షురాలిగా స్వప్నను ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్ రావు, నరోత్తం, మాణయ్యజనార్ధన్, భుజంగం తదితరులు హాజరయ్యారు.

వర్షాలకు కూలిన ప్రహరీ

రాయికోడ్‌: వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు స్థానిక ప్రభుత్వాసుపత్రి ప్రహరీ కొంత వరకు కూలిపోయింది. ఈ ప్రహరీ కూలడంతో పశువులు చొరబడుతున్నాయి.

'టీఆర్ఎస్‌లో నాయకుల చేరిక అబద్ధం'

ఎన్ఎస్‌యూఐ జిల్లా సమన్వయకర్త వినయ్‌గౌడ్

వట్‌పల్లి: ఎన్ఎస్‌యూఐకి చెందిన రెండు వందల మంది నాయకులు తెలంగాణ జాగృతిలో చేరారని జాగృతి నాయకులు చేస్తున్న ప్రచారం శుద్ధ అబద్ధమని ఎన్ఎస్‌యూఐ జిల్లా సమన్వయకర్త వినయ్‌గౌడ్ స్పష్టం చేశారు. సోమవారం వట్‌పల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యార్థుల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, టీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హమీలు ఇంత వరకు ఏ ఒక్కటీ అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. ఎన్ఎస్‌యూఐ మండలంలో బలంగా ఉందని దీన్ని దృష్టిలో పెట్టుకొని జాగృతి నాయకులు బలహీన పర్చేందుకు తప్పుడు ప్రచారాన్ని నిర్వహిస్తున్నారని ఆయన విమర్శించారు. జాగృతి నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు ఖాజా, నాయకులు మధుసూదన్, జహంగీర్, అవినాష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

'అందరి సహకారంతో గ్రామాభివృద్ధి'

గుమ్మడిదల: అందరి సహకారంతో గుమ్మడిదల గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని సర్పంచ్ ఇందెల సురేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ నరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం గ్రామంలోని కుర్మ బస్తీవాడలో గ్రామ పంచాయతీ, హనార్ పరిశ్రమ సహకారంతో మురుగు కాల్వ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకు లు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, వార్డు సభ్యులు కాలకంటి రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మద్దుల బాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కుమార్‌గౌడ్, నాయకులు దేవేందర్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, రవికాంత్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, ధర్మారెడ్డి, కరుణాకర్‌గౌడ్, అబ్బాస్, హనార్ పరిశ్రమ ప్రతినిధి దుర్గాప్రసాద్‌రావు పాల్గొన్నారు.


గుమ్మడిదలలో మురుగు కాల్వకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్

నారాయణఖేడ్ సినిమాలు

షెట్కార్‌సువర్ణ — వివేకం
వెంకటేశ్వర — నేనే రాజు.. నేనే మంత్రి

పెద్దశంకరంపేట

లక్ష్మి — జయ జానకి నాయక

వారం రోజుల వరకు డైవర్షన్ పనులు నిలిపివేత

కల్హేర్: భారీ వర్షాలు మూలంగా వారం రోజుల పాటు మండలంలో తెగిపోయిన డైవర్షన్ రహదారులను మరమ్మతులు చేయబోమని, ప్రజలు సహకరించి ప్రత్యామ్నాయ రహదారుల వెంట గమ్యస్థానం చేరుకోవాలని కల్హేర్ ఆర్అండ్‌బీ ఏఈ రాము సోమవారం ఒక ప్రకటనలో కోరారు. మాసాన్‌పల్లి-కల్హేర్, సంజీవ్‌రావుపేట సమీపంలో, ఖానాపూర్(కె) గ్రామ సమీపంలోని వంతెనల నిర్మాణం వద్ద ఏర్పాటు చేసిన డైవర్షన్ రహదారులు భారీ వర్షాలకు కొట్టుకు పోయాయని, మరమ్మతులు చేసిన వెంటనే మళ్లీ వర్షాలు వస్తే తెగి పోతున్నాయని తెలిపారు. ప్రజలు సహకరించి వారంరోజులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని కోరారు.

వినాయక మండపాల్లో భక్తుల సందడి


మంగల్‌పేట్ శివాజీ దళ్ వినాయక మండపంలో భక్తుల సందడి

నారాయణఖేడ్: వినాయక నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో భక్తుల సందడి కొనసాగుతుంది. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలోనూ ప్రత్యేకంగా యువజన సంఘాల ఆధ్వర్యంలో మండపాలను ఏర్పాటు చేయడంతో ఆయా మండపాల్లో భక్తుల సందడి పెరుగుతుంది. పోటాపోటీగా మండపాలను ఏర్పాటు చేసి ఆకట్టుకునే విధంగా అలంకరణలు చేయడంతో వాటిని తిలకించేందుకు జనాలు ఆసక్తి చూపుతున్నారు. అంతే కాకుండా అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు.

జిల్లా స్థాయి గణితం క్విజ్ పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన 'ఖేడ్' విద్యార్థులు


'ఖేడ్' విద్యార్థులను అభినందిస్తున్న జిల్లా కలెక్టర్ మాణిక్కరాజ్ కన్నన్

నారాయణఖేడ్: జిల్లా స్థాయి గణితం క్విజ్ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం కేఆర్ అశోక్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో ఏడో తరగతి చదువుతున్న హరిశ్చంద్ర ప్రసాద్, పల్లవీ, తెలుగు మాధ్యమంలో చదువుతున్న వంశీవర్దన్‌తో పాటు 6వ తరగతి ఆంగ్ల మాధ్యమంలో చదువుతున్న సతీశ్‌లు మండల, డివిజన్ స్థాయిలోను ప్రథమ స్థానంలో నిలిచి, జిల్లా స్థాయికి ఎంపికయ్యారన్నారు. జిల్లా స్థాయిలోను ప్రథమ స్థానంలో నిలవడంతో జిల్లా కలెక్టర్ మాణిక్‌రాజ్ కన్నాన్ తమ విద్యార్థులను అభినందించారు. వీరికి సెప్టెంబర్ 5న జిల్లా కలెక్టర్ రూ.10 వేల నగదు బహుమతిని ఇవ్వనున్నారని తెలిపారు. మారుమూల ప్రాంతంలో ఉన్న తమ పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచే విధంగా కృషి చేసిన ఉపాధ్యాయుడు సిద్దారెడ్డితో పాటు ఇతర ఉపాధ్యాయులకు, విద్యార్థులను ఆయన అభినందించారు.

సరుకులు అందడం లేదంటూ తహసీల్దార్‌కు లబ్ధిదారుల మొర

నారాయణఖేడ్: ఈ పాస్ విధానంతో వేలి ముద్రలు రావడం లేదని చౌక ధరల డీలర్లు తమకు సరుకులు ఇవ్వడం లేదని సోమవారం మంగల్‌పేటకు చెందిన పలువురు లబ్ధిదారులు స్థానిక తహసీల్దార్‌కు మొర పెట్టుకున్నారు. ప్రభుత్వం ఈ పాస్ విధానంతోనే సరుకులను సరఫరా చేయాలని సూచించడంతో డీలర్లు లబ్ధిదారుల వేలిముద్రల ఆధారంగా సరుకులను సరఫరా చేస్తున్నారు. దీంతో అనేక మంది వేలిముద్రలు రావడం లేదు. ఈ పరిస్థితుల్లో తమకు సరుకులు ఇవ్వడం లేదని సరుకుల కోసం గంటల తరబడి డీలర్ల వద్ద పడిగాపులు కాయాల్సి వస్తుందని వారు తహసీల్దార్ తారాసింగ్‌కు తెలిపారు.

ఆర్‌డబ్ల్యూఎస్ కార్మికుల సమ్మె నోటీసు

నారాయణఖేడ్: కనీస వేతనాలు చెల్లించాలనికోరుతూ సోమవారం నారాయణఖేడ్ గ్రామీణ మంచినీటి పథకం పరిధిలోని గుడూరు వాటర్ స్కీం సిబ్బంది సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ ఈఈకి సమ్మె నోటీసు అందించారు.

ఈ పాస్‌తో ఇక్కట్లు


ఈ పాస్ విధానంతో వినియోగదారుల వేలిముద్రలు తీసుకుంటున్న డీలర్

నారాయణఖేడ్: పారదర్శకతతో చౌక ధరల సరుకులను ప్రజలకు చేరవేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ఈ పాస్ విధానాన్ని ప్రవేశ పెట్టినప్పటికీ నారాయణఖేడ్ ప్రాంతంలో ఈ విధానం డీలర్లకు, వినియోగదారులకు తల నొప్పిగా మారింది. ప్రభుత్వం ఈ విధానాన్ని మంచి ఆలోచనతోనే ఏర్పాటు చేసినప్పటికీ నారాయణఖేడ్ ప్రాంతంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితులతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో వివిధ నెట్‌వర్క్‌ల సిగ్నల్స్ కూడా సక్రమంగా ఉండదని, ఫోర్‌జీ నెట్‌వర్క్ అందుబాటులో ఉంటేనే ఈ పాస్ విధానం సరుకులను సక్రమంగా పంపిణీ చేయగలుగుతామని డీలర్లు తెలిపారు. కొన్ని చోట్ల సిగ్నల్స్ అందక మరికొన్ని చోట్ల వినియోగదారుల వేలి ముద్రలు రాక సరుకులు ఇవ్వలేక పోతున్నామన్నామని డీలర్లు తెలిపారు. ఒక్కొక్క వినియోగదారుడికి సరుకులు సరఫరా చేయాలంటే పదిహేను నుంచి ముప్పై నిమిషాల సమయం పడుతుందన్నారు. రోజుకు 20 మందికి కూడా సరుకులను సరఫరా చేయలేక పోతున్నామన్నారు. సాంకేతిక సమస్యలుతో సకాలంలో తీర్చడం లేదని, దీంతో తాము పడరాని పాట్లు పడుతున్నామన్నారు. కొన్ని మార్లు అర్ధరాత్రి వరకు కూడా దుకాణాల్లోనే ఉండాల్సి వస్తుందన్నారు. వేలి ముద్రలు సరిపోని వారు చిన్నారులను కూడా దుకాణాలకు తీసుకు రావాల్సి వస్తుందన్నారు. ఏదిఏమైనా ఈ పాస్ విధానం తలనొప్పిగా మారిందని దీంతో అగస్టు మాసానికి సంబంధించి 50శాతం కూడా సరుకులను జనాలకు సరఫరా చేయలేదని డీలర్లు తెలిపారు. నారాయణఖేడ్ పరిధిలో 154 మంది డీలర్లు ఉండగా ఇంకా కొన్ని చోట్ల అసలు సరుకుల పంపిణీ ప్రారంభం కాలేదని అందువల్ల ప్రభుత్వం ఈ ప్రాంత పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని నెట్‌వర్క్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చాకే ఈ విధానాన్ని అమలు చేస్తే బాగుంటుందని డీలర్లు తెలిపారు.

నెట్‌వర్క్ అందక ఇబ్బందులు



తమ దుకాణం పరిధిలో ఈ నెట్‌వర్క్ కూడా సక్రమంగా రాదని దీంతో సరుకుల పంపిణీకి అనేక ఇబ్బందులకు గురవుతున్నాము. ప్రభుత్వం సిగ్నల్స్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఈ విధానాన్ని అమలు చేస్తే బాగుంటుంది.

- డీలర్, సత్యనారాయణ

వేలి ముద్రలు సరిపోక సరుకులు ఇవ్వలేకపోతున్నాం



ఈ పాస్ విధానంతో కార్డులో ఉన్న వారి వేలి ముద్రలు తీసుకొనే సరుకులను సరఫరా చేయల్సి ఉన్నప్పటికీ అనేక మందికి సంబంధించి వేలి ముద్రలు సరిపోవడం లేదని దీంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని మన్‌సూర్‌పూర్‌కు చెందిన డీలర్ హన్మంతు అన్నారు. ప్రభుత్వం వేలి ముద్రలు సరిపోని వారికి ప్రత్యేకంగా వీఆర్వో, వీఆర్ఏల వేలి ముద్రలతో సరుకులు ఇచ్చే ఏర్పాట్లు చేస్తే బాగుంటుంది.

- డీలర్, హన్మంతు

గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం

• ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి


రాపర్తిలో ముదిరాజ్ సంఘ భవనానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కల్హేర్: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమగు అన్ని రకాల సమస్యలు పరిష్కరించడంతో పాటు మౌలిక పరంగా అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని మీర్‌ఖాన్‌పేట, రాపర్తి గ్రామాల్లో ముదిరాజ్ సంఘ భవనాల నిర్మాణానికి, మార్డిలో స్మశాన వాటిక నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో జరిగిన బహిరంగ సభల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. గత ప్రభుత్వాలు ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని, తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామాభివృద్ధి విషయంలో పకడ్బందీగా ముందడుగు వేస్తుందని అన్నారు. వ్యక్తిగతంగా పలు పథకాలు ఇది వరకే కొనసాగిస్తున్న ప్రభుత్వం నూతనంగా అన్ని గ్రామాల్లోనూ పలు కుల సంఘాలకు భవనాలు, గొల్ల కుర్మలకు గొర్రెలు, త్వరలోనే వివిధ కుల వృత్తుల వారికి పని ముట్లు మంజూరు చేయబోతున్న ఏకైక ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు.

కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కిష్టారెడ్డి, మాజీ ఎంపీపీ అధ్యక్షుడు మల్లేశం, మాజీ ఏఎంసీ వెంకట్‌రాంరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు రాంసింగ్, వెంకటేశంగుప్త, దుర్గారెడ్డి, అంజిరెడ్డి, ఎంపీడీవో ఉమాదేవి, ఎస్ఐ ఏడుకొండలు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌లో

నారాయణఖేడ్ పట్టణ అభివృద్ధికి సమష్టిగా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సూచించారు. సోమవారం సాయంత్రం గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో రోజురోజుకు జనాభా పెరుగుతుందన్నారు. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి సర్పంచ్ నజీబ్, ఈవో మిస్కిన్, డీటీసీపీవో రమేష్ బాబు, విజిలెన్స్ కమిటీ సభ్యులు రవీందర్‌నాయక్, వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ పరిధిలోని సిబ్బంది పాల్గొన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న సర్కార్

• తెలంగాణ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి మహేశ్‌రాం


విలేకరులతో మాట్లాడుతున్న తెలంగాణ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి మహేశ్‌రాం

నారాయణఖేడ్: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని తెలంగాణ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి మహేశ్‌రాం పేర్కొన్నారు. సోమవారం నారాయణఖేడ్‌లో విలేకరులతో మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలకుముందు నిరుద్యోగులకు అరచేతిలో స్వర్గం చూపి అధికారంలోకి రాగానే ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు.

తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమకు ఉద్యోగాలు వస్తాయని నిరుద్యోగులు సంతోష పడినప్పటికీ సంతోషం లేకుండా పోతుందన్నారు. స్వపాలకుల పాలనలోను నిరుద్యోగుల మరణాలు కొనసాగడం దారుణమన్నారు. నారాయణఖేడ్ పట్టణానికి చెందిన రామకృష్ణ ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం దక్కించుకోవాలనే ఆలోచనతో బీఎస్సీ బీఎడ్‌ను పూర్తి చేసినప్పటికీ మూడు సంవత్సరాలు అయిన ప్రభుత్వం డీఎస్సీ నిర్వహించలేదన్నారు. దీంతో మనస్థాపానికి గురైన రామకృష్ణ భోజనం మాని అనారోగ్యానికి గురై మృతి చెందాడన్నారు. రామకృష్ణ మృతుకి ప్రభుత్వందే బాధ్యత అన్నారు.కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ నాయకులు అశోక్‌రెడ్డి, అమేర్, దత్తు, రాజు ఉన్నారు.

నిర్లక్ష్యంతోనే నిరుద్యోగి మృతి

నారాయణఖేడ్: ఉద్యోగంపై ఆశతో బీఎస్సీ, బీఎడ్ పూర్తి చేసిన ప్రభుత్వం డీఎస్సీ నిర్వహించక పోవడంతో నారాయణఖేడ్‌కు చెందిన నిరుద్యోగి రామకృష్ణ మృతి చెందాడని ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.

సోమవారం నారాయణఖేడ్ ఎంపీపీ సంజీవరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోజిరెడ్డి, యువజన కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు వినోద్‌పాటిల్, మాజీ ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి, న్యాయవాది సంగన్న, ఎంపీటీసీ పండరిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ రామక్రిష్ణ కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

జహీరాబాద్ సినిమాలు

మోహన్	ఫిదా
సినీమ్యాక్స్	వివేకం
అనురాగ్	జయ జానకి నాయక



తండాలో అధ్వానంగా ఉన్న నల్లా గుంతను పరిశీలిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ

'అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలి'

కోహీర్: అధికారులందరూ అందుబాటులో ఉండి అతిసార వ్యాధి సోకిన వారికి వైద్య సేవలందించాలని ఎంపీపీ అనితనర్సింలు, మండల జడ్పీటీసీ స్రవంతి అరవింద్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని సిద్దాపూర్‌తండాను సందర్శించి గ్రామంలోని పలు కాలనీలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపరిశుభ్రం కారణంగా, కలుషిత నీటితో తండావాసులకు అతిసార వ్యాధి సోకిందన్నారు. తండాలోని తాగునీటి నల్లాల నిర్వాహణ సక్రమంగా లేకపోవడం, మురుగుకాలువలు అస్తవ్యస్తంగా ఉండడంతోనే అతిసార వ్యాధి ప్రబలిందన్నారు. ప్రభుత్వాధికారులందరూ అతిసార వ్యాధి అదుపులోకి వచ్చేంత వరకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న నల్లాలకు మరమ్మతులు చేయించాలన్నారు. తాగు నీటి పైపులైన్లకు లీకేజీలు లేకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో బిక్షపతి, సర్పంచ్ రాచయ్య, నాయకులు భూమయ్య, శెట్టి, నర్సింలు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశం, డాక్టర్ శ్రీధర్, ఈవోపీఆర్డీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ స్వర్ణలత, బిక్యంసింగ్ ఉన్నారు.

'సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి'



ఎంపీడీవోకు వినతి పత్రం అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

రాయికోడ్: సీపీఎస్‌విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సోమవారం మండల పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో స్టీవెన్‌నీల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు సంగయ్యస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. సెప్టెంబర్ 1వ తేదీన సామూహిక సెలవులు పెట్టడం జరిగిందన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సుభాశ్, నరేందర్, కార్యదర్శులు సంగయ్యస్వామి, రాజేందర్‌పాటిల్, సంగయ్య, దుర్గయ్య, షాదుల్లా, లక్ష్మణ్, ఎల్లయ్య, సంగారెడ్డి, అనిత పాల్గొన్నారు.

టీడీపీ నేత బక్కయ్యగుప్తా మృతి

జహీరాబాద్: జహీరాబాద్ పట్టణానికి చెందిన టీడీపీ నాయకుడు బక్కయ్యగుప్తా అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. మృతి చెందిన బక్కయ్యగుప్త పలు పదవులను చేపట్టారు. టీడీపీ అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారు. ఆయన మృతికి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వై.నరోత్తంతో పాటు పలువురు టీడీపీ నాయకులు సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు. అనంతరం నిర్వహించిన బక్కయ్యగుప్త అంత్యక్రియల్లో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

రాయికోడ్‌లో

రాయికోడ్: టీడీపీ సీనియర్ నాయకుడు బక్కయ్యగుప్త మృతి పార్టీకి తీరని లోటని టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మల్లికార్జున్‌పాటిల్ అన్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి పార్టీకి వెన్నంటి ఉండి సేవలందించారని ఆయన గుర్తు చేశారు. పార్టీ బలోపేతానికి చేసిన కృషి మరువలేనిదన్నారు.

వర్షాలతో చిత్తడిగా అంతర్గత రోడ్లు



రాయికోడ్‌లో బురదమయంగా మారిన రహదారి

రాయికోడ్: మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని పలు కాలనీల రోడ్లు చిత్తడిగా మారాయి. దీంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండల కేంద్రమైన రాయికోడ్‌తో పాటు మండలంలోని పీపడ్‌పల్లి, పాంపాడ్, హస్నాబాద్, అల్లాపూర్, సిరూర్, మహబత్‌పూర్ తదితర గ్రామాల్లోని కాలనీలకు సీసీరోడ్లు, మెటల్ రోడ్లు లేకపోవడంతో వర్షాలు కురియడంతో కాలనీలకు వెళ్లే రోడ్లన్నీ బురదమయంగా మారాయి. మురుగు కాలువలు నిర్మించకపోవడంతో మురుగు నీటితో పాటు వర్షపు నీరు రోడ్లపై ప్రవహిస్తుంది. ఆ మురుగు నీటిలో ప్రజలు నడిచేందుకు తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారు.

ఈ మురుగు నీరు నిల్వ ఉండడంతో అంటు రోగాలు వచ్చే ప్రమాదం ఉంది. ఉన్న కొన్ని మురుగు కాలువల్లో చెత్త, చెదారం పేరుకుపోవడంతో మురుగు నీరు రోడ్లపైకి చేరుతుంది. గ్రామాల్లోని అంతర్గత రోడ్లకు వర్షాకాలంలో మొరం, కంకర వేసి మెటల్ రోడ్డుగా మారిస్తే ప్రజలకు ఇబ్బందులు తొలుగుతాయి. వర్షాలు కురవడంతో గ్రామాలలోని మురుగు కాలువలు చెత్తచెదారంతో పేరుకుపోయాయి. వైద్య సిబ్బంది, పంచాయతీ అధికారులు కనీసం బ్లీచింగ్ పౌడర్‌ను కూడా చల్లడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. వర్షాలు కురిసి బావుల్లో కొత్త నీరు చేరడంతో బావులు, మంచి నీటి ట్యాంకుల్లో బ్లీచింగ్ పౌడర్ వేయడంలేదని పలువురు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామాల్లోని కాలనీలకు వెళ్లే రోడ్లకు బీటీ, సీసీరోడ్లు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

కాలనీలకు సీసీరోడ్లు నిర్మించాలి



కాలనీల్లోని అంతర్గత రోడ్లకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసి సీసీరోడ్లు, మెటల్ రోడ్లు నిర్మిస్తే ప్రజల ఇబ్బందులు తొలుగుతాయి. ప్రస్తుతం వర్షాలు బాగా కురియడంతో కాలనీల రోడ్లపై నీరు, బురద పేరుకుపోయి నడవాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కనీసం అంతర్గత రోడ్లపై మొరం, కంకర వేసి మెటల్ రోడ్లుగా మారుస్తే ప్రజలు ఇబ్బందులు కొంతమేర తీరుతాయి.

- సతీశ్ కులకర్ణి, రాయికోడ్

పూజలందుకుంటున్న గణనాథులు



రాయికోడ్‌లో వినాయక మండపం వద్ద బతుకమ్మ ఆట ఆడుతున్న మహిళలు



కోహీర్ మండలంలోని శేడిగుట్టతండాలో వినాయకుడి వద్ద భక్తులు నిర్వహిస్తున్న పూజలు



చీలపల్లితండాలోని గణేశుడివద్ద పూజలో పాల్గొన్న బీజేపీ నాయకులు

జహీరాబాద్: పట్టణంలోని పలుప్రాంతాల్లోని మండపాల్లో ప్రతిష్ఠించిన గణనాథులకు ఉదయం, సాయంత్రం వేళల్లో పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. రాత్రి వేళలో భజన, కీర్తనలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పట్టణంలోని ఎన్జీవోఎస్ కాలనీలో గల శ్రీకృష్ణవేణి పాఠశాలలో ప్రతిష్ఠించిన వినాయకుడికి వివిధ రకాల నైవేద్యాలను సమర్పించారు. సోమవారం ఆయా మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

రాయికోడ్‌లో

రాయికోడ్: మండల కేంద్రమైన రాయికోడ్‌తో పాటు మండల పరిధిలోని హస్నాబాద్, సిరూర్, మహబత్‌పూర్, కుస్నూర్, చిమ్నాపూర్, నల్లంపల్లి, పీపడ్‌పల్లి, ఇటికేపల్లి తదితర గ్రామాల్లో ప్రతిష్ఠించిన వినాయక మండపాల వద్ద ఉదయం, సాయంత్రం వేళల్లో పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళల్లో సాంస్కృతిక, భజన కార్యక్రమాలను నిర్వహించారు. మండల కేంద్రమైన రాయికోడ్‌లోని సిద్ధివినాయక యువజన సంఘం సభ్యులు ప్రతిష్ఠించిన వినాయకుడి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మహిళలు బతుకమ్మ పాటలు ఆలపిస్తూ బతుకమ్మ ఆట ఆడారు. అలాగే చిమ్నాపూర్‌లోని ప్రతిష్ఠించిన వినాయకుడి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు, మండప నిర్వాహకులు, మహిళలు పాల్గొన్నారు.

కోహీర్‌లో

కోహీర్: మండల కేంద్రమైన కోహీర్‌తో పాటు మండల పరిధిలోని దిగ్వాల్, కవేలి, చింతల్‌ఘట్, బిలాల్‌పూర్, మనియార్‌పల్లి, మాచిరెడ్డిపల్లి, ఖానాపూర్, పిచేరాగడి తదితర గ్రామాలతో పాటు తండాల్లో మూడు రోజులుగా వినాయకుల విగ్రహాల వద్ద గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. రాత్రి వేళల్లో మండపాల వద్ద భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయా గ్రామాల్లో సోమవారం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

ఝరాసంగంలో

ఝరాసంగం: ఝరాసంగంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గణేష్ ఉత్సవాలను ఘనంగా చేపడుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో మండపాల వద్ద అర్చకులచే నిర్వాహకులు ప్రత్యేక పూజలను చేయిస్తున్నారు. ఆయా గ్రామాల్లోని మండపాల వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. మండల పరిధిలోని చీలపల్లితండాలో గణేశ్ ఉత్సవాలకు బీజేపీ జిల్లా ఎస్టీ కిసాన్ మోర్చా అధ్యక్షురాలు కల్యాణి, బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు మల్లికార్జున్‌పాటిల్‌లు పాల్గొన్నారు. వారు అక్కడ ప్రత్యేక పూజలను నిర్వహించారు.

'విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి'

కోహీర్: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని సోమవారం మండల బీజేపీ నాయకులు స్థానిక తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ఆంజనేయులుయాదవ్ మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాకముందు తెలంగాణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని చెప్పిన టీఆర్ఎస్ వారు ప్రస్తుతం ఈ విషయంపై నోరు మెదపడం లేదన్నారు. కర్ణాటక, మహరాష్ట్రల మాదిరిగా టీఆర్ఎస్ ప్రభుత్వం కూడా విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామాగౌడ్, శివకుమార్, నర్సింలు, వైద్యనాథ్, చంద్రశేఖర్, ప్రదీప్, శ్రీశైలం, మల్లేశం పాల్గొన్నారు.

నంద్యాలలో టీడీపీ విజయంపై హర్షం

రాయికోడ్: ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించడంపై టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మల్లికార్జున్ పాటిల్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని, దీంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా పత్తిపంట సాగు అధికంగా ఉందని, అందుకు గాను మార్కెట్ కమిటీల ద్వారా పత్తికొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ, అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఎంపీ సిద్దన్నపాటిల్, రాచయ్యస్వామి, నాయకులు శంకర్‌గుప్త, రాములు పాల్గొన్నారు.

ఆ పల్లెలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తున్నాయి. వందశాతం ఇంకుడుగుంతలు, మరుగుదొడ్లు నిర్మించి స్వచ్ఛ గ్రామాలుగా నిలిచాయి. ఒకటి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని సలాఖ్‌పూర్ కాగా, మరొకటి సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ఉసిరికపల్లి.

ఆదర్శ పల్లెలు

అభివృద్ధిలో దూసుకుపోతున్న గ్రామాలు • ప్రభుత్వ పథకాల సద్వినియోగంలో ముందు
వందశాతం ఇంకుడుగుంతలు, మరుగుదొడ్లు • హరితహారంలో మొక్కల సంరక్షణ


సలాఖ్‌పూర్ రోడ్డు

స్వచ్ఛ సలాఖ్‌పూర్

మద్దూరు : ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ మద్దూరు మండలంలోని సలాఖ్‌పూర్ గ్రామం అన్నింటా ఆదర్శంగా నిలుస్తోంది. సిద్దిపేట జిల్లా పంచాయతీ అధికారి సురేష్‌బాబు సూచనలతో గ్రామస్థుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సర్పంచ్ కామిడి రజిత ప్రదీప్‌రెడ్డి పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు.మద్దూరు మండలంలోని సలాఖ్‌పూర్ గ్రామంలో 3,500 జనాభాతో 10 వార్డుల్లో 2500 ఓటర్లు ఉన్నారు. 300 ఇళ్లున్నాయి. 200 పైగా చిన్నసన్నకారు రైతులున్నారు.

అందరూ కలిసికట్టుగా

ప్రభుత్వం వంద శాతం ఇంటిపన్నులు వసూళ్లు చేసిన గ్రామపంచాయతీలకు ప్రోత్సాహక బహుమతి కింద గ్రామాభివృద్ధికి రూ.3 లక్షలు అందిస్తామని జారీ చేసిన ఆదేశాలను స్ఫూర్తిగా తీసుకున్న సర్పంచ్ ఇంటింటికీ అవగాహన కల్పించి గ్రామస్థులను చైతన్యం చేశారు. మండలంలోని అన్ని గ్రామాలకంటే ముందుగా వంద శాతం పన్నులు వసూళ్లు చేసి డీపీవో సురేష్‌బాబుతో ప్రశంసలు అందుకున్నారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాన్ని అందిపుచ్చుకున్నారు. రోజురోజుకూ పడిపోతున్న భూగర్భజలాల సంరక్షణకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇంకుడుగుంతల బృహత్తర కార్యక్రమాన్ని పట్టుదలతో చేపట్టారు. వృథా నీటిని అరికట్టేందుకు ఇంటింటికీ ఇంకుడు గుంతలను నిర్మించారు. వందశాతం పూర్తి చేసి శభాష్ అనిపించుకున్నారు. దీంతో పాటు ఆరుబయట మలమూత్రాదులతో పరిసరాలు అపరిశుభ్రంగా మారకుండా ఉండేందుకు ప్రభుత్వం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు ఇస్తున్న ప్రోత్సాహంతో సంపూర్ణ పారిశుధ్యాన్ని సాధించేందుకు నడుంబిగించారు. సొంతంగా సిమెంట్ ఇటుకలను తయారు చేసి పనుల్ని వేగవంతంగా పూర్తి చేసేందుకు గ్రామస్తులు కృషి చేశారు. 263 మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తిచేయించారు. గ్రామస్థుల సహకారంతో బహిరంగ మలమల మూత్ర విసర్జన చేస్తే 500 జరిమానాతో పాటు ప్రభుత్వ పథకాలు నిలుపుదల చేస్తామని హెచ్చరించి సంపూర్ణ పారిశుధ్య గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన హరిత హారం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామానికి వచ్చే రహదారికి ఇరువైపులా నాటిన 1,250 మొక్కలను సంరక్షించుకోవడంతో పాటు గ్రామంలో, ప్రభుత్వ పాఠశాల, కార్యాలయాల్లో 25 వేల మొక్కలను నాటి సంరక్షణకు చర్యలు తీసుకున్నారు.

చిన్నసన్నకారు రైతుల పశువుల సంరక్షణకు ప్రభుత్వం అందిస్తున్న పాకల(వసతి)నిర్మాణాలను రైతుల దరిచేర్చేందుకు దృష్టిసారించి 20 పశువుల షెడ్లు, 30 గొర్రెమేకల షెడ్ల మంజూరుకు అధికారులకు ధరఖాస్తు చేయించి షెడ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టి పనుల్ని వేగవంతంగా పూర్తిచేయిస్తున్నారు. గ్రామాభివృద్ధికి కోసం నిరంతరం శ్రమిస్తున్న సర్పంచ్‌ను సహకరిస్తున్న గ్రామస్థులను అధికారులు అభినందిస్తున్నారు.





సలాఖ్‌పూర్ ప్రధాన రోడ్డులో నాటిన చెట్లకు ఏర్పాటు చేసిన ట్రీగార్డులు, గ్రామంలో నిర్మించిన మరుగుదొడ్లు, గ్రామ పంచాయతీ కార్యాలయం

గ్రామస్థుల సహకారంతోనే గ్రామాభివృద్ధి



బంగారు తెలంగాణ కోసం పాటు పడుతున్న ప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నాం. అధికారుల ప్రోత్సాహంతో ముందుకెళుతున్నాం. ఇంటింటికీ ఇంకుడుగుంతల నిర్మాణం, వందశాతం పన్నుల వసూళ్ళ, సంపూర్ణ పారిశుధ్యంలో భాగంగా మరుగుదొడ్డి నిర్మాణాలు, భవిష్యత్తు తరాల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన హరితహారాన్ని, రైతుల పశువుల సంరక్షణకు అందిస్తున్న షెడ్ల నిర్మాణాలను గ్రామస్థుల, అధికారుల సహకారంతో సద్వినియోగం చేసుకుంటున్నాం. ప్రభుత్వం గ్రామాభివృద్ధికి అందిస్తున్న ప్రోత్సాహక బహుమతులను అందిపుచ్చుకుని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలవాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నాం.

-కామిడి రజిత,
సలాఖ్‌పూర్ సర్పంచ్

ఉత్తమ పల్లె ఉసిరికపల్లి

మనూరు: నూతనంగా ఏర్పడిన పంచాయతీ గ్రామస్థులంతా చేయిచేయి కలిపి కృషి చేయడంతో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. ఇతర పంచాయతీలకు ఆదర్శంగా నిలుస్తుంది. సంగారెడ్డి జిల్లా మనూరు మండలం ఉసిరికపల్లి గత పంచాయతీ ఎన్నికలో నూతనంగా ఏర్పడింది. గ్రామంలో 137 కుటుంబాలకు 1300 జనాభా ఉంది. గతంలో ఈ గ్రామం రాయిపల్లి పంచాయతీకి అనుబంధంగా ఉండేది. ఈ పల్లె మంజీర నదిలో ముంపునకు గురికావడంతో పునరావాసం కింద గ్రామాన్ని నూతనంగా నిర్మించారు. గతంలో ఈ గ్రామం అరకొర సౌకర్యాలతో ఉన్నప్పటికీ ప్రస్తుతం సర్పంచ్ ఎస్.వీరమణి నాగేశ్వర్‌రావు ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారు. అభివృద్ధే ధ్యేయంగా గ్రామస్థులను మమేకం చేశారు. ముందుగా గ్రామ సభలు నిర్వహించి ప్రతి ఇంటికీ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేలా అవగాహన కల్పించారు. వందశాతం మరుగుదొడ్లను నిర్మించారు. అదే విధంగా ప్రతి ఇంటికీ ఇంకుడు గుంతలు సైతం నిర్మించారు. హరితహారంలో భాగంగా ప్రతి వీధిలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటారు. వీటిని సంరక్షించుకోవడానికి పంచాయతీ నిధుల ద్వారా ప్రతి మొక్కకు ట్రీగార్డ్‌ను ఏర్పాటు చేశారు. వీధుల్లో ఎల్‌ఈడీ బల్బులు వెలగడంలో రాత్రి సమయంలో పట్టణ ప్రాంతంలా అందంగా కనిపిస్తుంది. స్వచ్ఛ భారత్ ద్వారా ప్రభుత్వం చెత్తను తొలగించడానికి రిక్షాను అందజేశారు. పారిశుధ్య కార్మికుడిని నియమించి గ్రామంలో చెత్త తొలగిస్తున్నారు. తాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రతి వీధిలో మినీవాటర్ ట్యాంక్ నిర్మించారు.


వాటర్ ట్యాంక్


మనూరు మండలంలోని ఉసిరికపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నాటిన మొక్కలకు ఏర్పాటు చేసిన ట్రీగార్డు




గ్రామంలోని చెత్తను తొలగిస్తున్న పారిశుధ్య కార్మికుడు, నిర్మించిన మరుగుదొడ్డి

అందరి సహకారంతో అభివృద్ధికి కృషి



గ్రామంలో అందరి సహకారంతో చేయి చేయి కలిపి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నాను. చిన్న పంచాయతీకి వస్తున్న కొద్దిపాటి నిధులతోనే సమస్యలను పరిష్కారం చేస్తున్నాం. ప్రభుత్వం స్పందించి ప్రత్యేక నిధులు కేటాయిస్తే గ్రామంలో సీసీ రోడ్లు నిర్మిస్తాం.

- ఎస్.వీరమణి నాగేశ్వర్‌రావు,
సర్పంచ్ ఉసిరకపల్లి

వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం

గ్రామస్థుల సహకారంతో ప్రతి ఇంటికీ వ్యక్తిగత మరుగుదొడ్డి, ఇంకుడుగుంతను నిర్మించాం. గ్రామంలో నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించుకోవడానికి ట్రీగార్డ్స్‌ను ఏర్పాటు చేశాం. మొక్కలు ఏపుగా పెరుగుతున్నాయి. ఉసిరికపల్లి ఆదర్శంగా గ్రామంగా ఎంపిక దశలో ఉంది.

- రాజశేఖర్‌రెడ్డి,
పంచాయతీ కార్యదర్శి



మరువకుమా మాతృభాష

నేడు తెలుగు భాషా దినోత్సవం

- **తేట తెలుగుకు ప్రాచీన హోదా**
- **తెలుగు భాషను కాపాడాలి : పలువురు రచయితలు**

హుస్నాబాద్ : ఆణిముత్యాల్లాంటి గుండ్రని అక్షరాలు కలిగిన విశిష్టమైన భాష తెలుగు. దేశ బాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు తెలుగు భాషను కీర్తించారు. ప్రాచీన కవితల నుంచి ఆధునిక పోకడల వరకు అలరారుతున్న భాష తెలుగు. తేనెల తేటల తీయని తెలుగు భాషగా, గొప్ప సాహిత్యానికి ఆయువు పట్టుగా తెలుగు ప్రముఖ స్థానాన్ని పొందింది. మాతృ భాషలో ఉండే మాధుర్యాన్ని అవగాహన చేసుకొని పరదేశీయులు సైతం తెలుగు భాషను ఎంతగానో అభిమానించారు. తెలుగు అక్షరాలు, పదాల్లో ఉన్న మాధుర్యం మరే ఏ ఇతర భాషల్లో కనిపించదు. ఏ భాష వారైనా తెలుగును సులువుగా నేర్చుకునే విధంగా ఉంటుంది. భారతీయ భాషలన్నింటికీ చరిత్ర ఉంది. 2008 అక్టోబర్‌లో తెలుగుకు ప్రాచీన హోదా ఏర్పడింది. తెలుగు భాషలో గ్రాంధికానికి స్వస్తి చెప్పి వ్యవహారికానికి నాంది పలికిన ప్రసిద్ధ భాషాశాస్త్రవేత్త గిడుగు రామమూర్తి పంతులు జయంతి ఆగస్టు 29 సందర్భంగా తెలుగు భాష దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాం. నేడు ఇంగ్లిష్ మోజులో పడి తెలుగు భాషా గౌరవాన్ని తగ్గిస్తున్నారు. మాతృభాషలో విద్యాబోధన నిర్వహించాలని కమిషన్లు సిఫారసు చేసినా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ప్రైవేటు ఇంగ్లిష్ మీడియం స్కూల్స్‌తో పోటిపడి ప్రభుత్వ పాఠశాలలు సైతం ఇంగ్లిష్ మాధ్యమంలో తరగతులను బోధిస్తున్నాయి. ఇదే విధానం కొనసాగితే రానున్న కాలంలో మాతృభాషా కాస్త మృతభాషగా మారే ప్రమాదముందని సాహితీవేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలుగుతో పాటు తెలంగాణ మాండలికాలను, యాస భాషలను రక్షించుకోవాలని మాతృ భాష దినోత్సవం సందర్భంగా పలువురు రచయితలు అభిప్రాయం వ్యక్తంచేశారు.



గిడుగు రామమూర్తి

అధికార భాషా సంఘం బాధ్యతను విస్మరించింది



తెలుగు భాష రక్షణలో అధికార భాష సంఘం బాధ్యతలను విస్మరించింది. మాతృ భాషలోనే విద్యాబోధన చేయాలని అనేక కమిషన్లు సిఫారసు చేసినా ప్రభుత్వాలు పట్టించుకోలేదు. ప్రైవేట్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలతో పోటీ పడి ప్రభుత్వ బడుల్లోనూ ఇంగ్లిష్ మాధ్యమాలు తీసుకరావడం వల్ల ఇప్పటి తరానికి తెలుగు భాషను దూరం అవుతుంది. భాషా శాస్త్రవేత్తలు చెప్పిన ప్రకారం 40 శాతం మంది ఈ భాషకు దూరమైతే భవిష్యత్తులో తెలుగు భాష మృత భాష అవుతుంది. ప్రభుత్వ శాఖల్లో ఉత్తర్వులన్నీ తెలుగులోనే వచ్చే విధంగా సర్కారు కృషి చేయాలి.

- వి.మల్లేశం, తెలంగాణ సాహితి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు

తెలుగు భాషను తప్పని సరిచేయాలి



తెలుగు భాష పరిస్థితి రోజురోజుకి దారుణంగా మారుతోంది. ఆంగ్ల భాష పట్ల మమకారం ఉన్నా అందులో ప్రావీణ్యం సంపాదించుకుని తెలుగుపై దృష్టి సారించాలి. మాతృభాషను మాత్రం మరువకూడదు. తమిళనాడు ప్రభుత్వం ఆ రాష్ట్ర భాషను ప్రాథమిక స్థాయి నుంచి తప్పని సరి చేసింది. వారికుండే మాత్ర భాష అభిమానం మన పాలకుల్లో కొంత ఉన్నా నేడు ఈ పరిస్థితి దాపురించేది కాదు. మన రాష్ట్రంలో కూడ ప్రాథమిక స్థాయి నుంచి తెలుగు భాష బోధనను ప్రభుత్వం తప్పని సరిచేయాలి.

- శ్రీదాస్యం లక్ష్మయ్య,
ఉదయ సాహితీ అధ్యక్షుడు, హుస్నాబాద్

ప్రపంచీకరణతో కనుమరుగు



భావ వ్యక్తీకరణకు భాష ఒక సాధనం. నేడు ప్రపంచీకరణతో స్థానిక భాషలన్నీ కాలగర్భంలో కలిసి పోతున్నాయి. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, జీవన విధానాన్ని వ్యక్తీకరించుటకు మాతృభాష మహోన్నతమైన పాత్ర పోషిస్తుంది. మాతృభాషను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది.

- పొన్నాల బాలయ్య,
తెలంగాణ రచయితల సంఘం
సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు

మాతృభాష పునాదులపై సంస్కృతి నిర్మాణం



మాతృభాష పునాదులపై సంస్కృతి, సంప్రదాయ, నైతిక విలువలు నిర్మించబడుతాయి. జాతికి పట్టు గొమ్మ మాతృ భాష. పరభాష నేర్చుకోవడానికి మాతృభాషనే పునాది. తెలుగు భాషను కాపాడుకోవాలి. రానున్న తరాలకు రాచబాట వేయాలి.

- నాదమునుల రామారావు,
తెలుగు వెలుగు వ్యవస్థాపక అధ్యక్షుడు

విద్యార్థులకు వరం
విద్యాలక్ష్మి పథకం


ఉన్నతవిద్యకు కేంద్ర ప్రభుత్వం చేయూత • రుణాలు అందించేందుకు ప్రత్యేక పోర్టల్

అక్కన్నపేట: నిరుపేద ప్రతిభావంతులు ఉన్నత విద్య ఆకాంక్షను నెరవేర్చుకోవడానికి కేంద్ర ప్రభుత్వం సహాయం అందజేసుందుకు ప్రత్యేక పథకాన్ని తీసుకొచ్చింది. కేంద్ర మంత్రి ఆరుణ్‌జైట్లీ 2015-16 కేంద్ర వార్షిక బడ్జెట్‌లో విద్యాలక్ష్మి పథకం ప్రవేశపెట్టారు. గత ఏడాది ఆగస్టు 15న ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ పథకం కింద లబ్ధి పొందాలంటే ఉండాల్సిన అర్హతలు, విధి విధానాలు ఇలా ఉన్నాయి.



ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

బ్యాంకు రుణాలను పొందాలనుకునే వారు హెచ్‌టీటీపి. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.విద్యాలక్ష్మిడాట్‌కమ్.ఇన్ అనే ప్రత్యేక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఈ వెబ్‌సైట్ మొదటి పేజీలో రిజిస్టర్ బాక్సును క్లిక్ చేయాలి. ఆ వెంటనే మరో బాక్సు వస్తుంది. అందులో అడిగిన పేరు, ఇతర వివరాలను నమోదు చేయాలి. దారి ఆధారంగా మరో బాక్సు తెరువాలి. అందులో ఫిపల్ సింగల్ ఫామ్ అని ఉంటుంది. దాన్ని క్లిక్ చేసి అడిగిన వివరాలను నమోదు చేయాలి. ఆ తరువాత మూడో బాక్సును తెరిచి అప్లైమల్టీపుల్ బాక్సును క్లిక్ చేయాలి. ఏ బ్యాంకు ద్వారా రుణం పొందాలనుకుంటున్నారో సంబంధిత బ్యాంకు దరఖాస్తు పూర్తి చేసుకుని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి. తరువాత దరఖాస్తు ఏ స్థితిలో ఉంది, రుణం ఎప్పుడు వస్తుంది, ఏ మేరకు ఇస్తారు అనే వివరాలను ఎప్పటికప్పుడు ఈ వెబ్‌సైట్‌లోనే పాస్‌వర్డు ఆధారంగా తెలుసుకునే వీలు ఉంటుంది. కెనరా, యూనియన్, ఆంధ్రా, ఐడీబీఐ, యూబీఐ, పంజాబ్ నేషనల్, బీవోబీ, హెచ్‌డీఎఫ్‌సీ తదిరత బ్యాంకులున్నాయి.



విద్యాలక్ష్మి వెబ్‌సైట్

ఆర్థిక మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో

విద్యారుణాలు అందించే ఈ ప్రత్యేక పోర్టల్ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడుస్తోంది. ఉన్నత విద్య మానవవనరుల అభివృద్ధి శాఖలు, భారతీయ బ్యాంకుల సంఘం (ఐబీఏ) సంయుక్త భాగస్వామ్యంతో పర్యవేక్షిస్తారు. రూ.4.5 లక్షల ఆధాయం ఉన్న కుటుంబ దేశీయ విద్యారుణం తీసుకుంటే ప్రభుత్వమే భరిస్తుంది. రూ.7.5 లక్షల వరకు పదిశాతం, ఆపైన దాటితే 10.75శాతం వడ్డీ విధిస్తారు. దేశీయ విద్యకు రూ.10 లక్షల వరకు ఇస్తారు. రూ.4లక్షల వరకు ఏవిధమైన సెక్యూరిటీ లేకుండా రుణం మంజూరు చేస్తారు. ఆ మొత్తం దాటితే రూ.7.50 లక్షల వరకు మూడో వ్యక్తి నుంచి వ్యక్తిగత హామీ తీసుకుంటారు. అధి కూడా దాటితే ఆస్తులను హామీగా ఇవ్వాల్సి ఉంటుంది. విదేశీ విద్యకు రూ.15 లక్షల నుంచి 60 లక్షల వరకు అందజేస్తారు. ఎస్‌బీఐవో ఎంపిక చేసిన బ్రాంచ్‌లు, ఇతర విశ్వవిద్యాలయాల్లో సీట్లు వచ్చినా వారికి రూ. 1.5 కోట్ల వరకు రుణం ఇచ్చే అవకాశం ఉంది.

ధ్రువీకరణ పత్రాలు ఉండాలి

విద్యార్థి చదివిన విద్యాసంస్థ నుంచి బదిలీ ధ్రువపత్రం, మార్కుల జాబితాలు ఇప్పటివరకు పొందిన ఉపకార వేతన వివరాల పత్రాలు, ఉన్నత విద్యార్యాంకు కార్డు, ప్రవేశ అనుమతి పత్రాలు ఉండాలి. అలాగే చేయాల్సిన కోర్సు, ఫీజుల అంచనా వివరాలను సమర్పించాల్సి ఉంటుంది.



The new Chairman of Railway Board?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. **Who is the winner of World Food Prize for 2017?**
1) David Grossman
2) Alvin Carl Plantinga
3) Yves Meyer 4) Akinwumi Adesina
5) None of these

2. **Find the correct statement?**
1) Ram Nath Kovind is the 14th President of India, assumed office on 25 July 2017.
2) Venkaiah Naidu is the 13th Vice-President of India, assumed office on 11 August 2017.
3) Justice Dipak Mishra is the 45th Chief Justice of India, assumed office on 28 July 2017.
4) Achal Kumar Jyoti is the 21st Chief Election Commissioner of India, assumed office on 6 July 2017. 5) All of the above

3. **Shanghai Cooperation Organisation (SCO) summit 2017 was held in Astana, Kazakhstan. Who is the President of Kazakhstan?**
1) Nursultan Nazarbayev
2) Almazbek Atambayev
3) Emomali Rahmon
4) Shavkat Mirziyoyev 5) None of these

4. **International Day Against Drug Abuse and Illicit Trafficking is observed on…**
1) June 26 2) July 26 3) August 26
4) September 26 5) October 26

5. **Which state government has launched an exclusive 24×7 helpline '181' for women?**
1) Andhra Pradesh 2) Karnataka
3) Kerala 4) Tamil Nadu 5) Telangana

6. **Which state chief minister has been chosen for the National Agriculture Leadership Award-2017 by the Indian Council of Food and Agriculture (ICFA) under the chairmanship of well known agriculture scientist Prof.M.S. Swaminathan?**
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Telangana 4) Maharashtra
5) Andhra Pradesh

7. **The ONGC board recently approved the acquisition (51.11% equity stake) of which of the following public sector companies?**
1) IOC 2) BPCL 3) HPCL 4) OIL 5) None

8. **Who is the author of the book "I am HIV positive, so what"?**
1) Ch.Pradip Kumar Singh
2) Jayanta Kalita 3) Arundhati Roy
4) Chetan Bhagat 5) Salman Rushdie

9. **At present the number of Regional Rural Banks (RRBs) in India?**
1) 36 2) 46 3) 56 4) 66 5) None of these

10. **The winners of Rajiv Gandhi Khel Ratna Award for 2017?**
1) Viswanathan Anand and Karnam Malleswari
2) Sachin Tendulkar and Mahendra Singh Dhoni
3) P.V.Sindhu and Dipa Karmakar
4) Jitu Rai and Sakshi Malik
5) Devendra Jhajharia and Sardara Singh

11. **The first regional office of New Development Bank (NDB) was opened in..**
1) Sao Paulo 2) Moscow 3) Mumbai
4) Shanghai 5) Johannesburg

12. **Who is the Pakistan's new High Commissioner to India?**
1) Shahid Khaqan Abbasi
2) Sohail Mahmood
3) Khawaja Muhammad Asif
4) Mamnoon Hussain
5) Khurram Dastgir Khan

13. **The Government of India's Disin vestment Target for 2017-18?**
1) Rs 42,500 crore 2) Rs 52,500 crore
3) Rs 62,500 crore 4) Rs 72,500 crore
5) None of these

14. **The Andhra Pradesh Grameena Vikas Bank(APGVB) is a regional rural bank sponsored by….**
1) State Bank of India 2) Andhra Bank
3) Syndicate Bank 4) Indian Bank
5) None of these

15. **Which of the following countries is NOT a member of G7 group?**
1) Germany 2) Britain 3) France
4) Italy 5) Sweden

16. **Who is the winner of Men's Singles in 2017 Rogers Cup?**
1) Alexander Zverev 2) Roger Federer
3) Pierre-Hugues Herbert
4) Nicolas Mahut 5) None of these

FOR ALL COMPETITIVE EXAMS

17. **Match the following?**

Summit	Hosting Place
A. G7 Summit 2017	(i) Taormina, Italy
B. G20 Summit 2017	(ii) Hamburg, Germany
C. SCO Summit 2017	(iii) Astana, Kazakhstan
D. APEC Summit 2017	(iv) Da Nang, Vietnam
E. BRICS Summit 2017	(v) Xiamen, China

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(v)	(i)	(iii)	(ii)	(iv)
3)	(iv)	(ii)	(i)	(v)	(iii)
4)	(iii)	(iv)	(ii)	(i)	(v)
5)	(i)	(ii)	(iii)	(iv)	(v)

18. **Which city will host the Summer Olympics in 2028?**
1) Rio de Janeiro 2) Tokyo 3) Paris
4) Los Angeles 5) None of these

19. **Who is Hun Sen?**
1) The Prime Minister of Singapore
2) The Prime Minister of Australia
3) The Prime Minister of Bhutan
4) The Prime Minister of Cambodia
5) The Prime Minister of China

20. **The new Chairman of Railway Board?**
1) Suresh Prabhu 2) Ashwani Lohani
3) K.K.Venugopa 4) Achal Kumar Jyoti
5) Rajiv Kumar

21. **Which of the following is the Super Regulatory Body and the idea to create was first mooted by the Raghuram Rajan Committee on Financial Sector Reforms in 2008?**
1) Reserve Bank of India (RBI)
2) Securities and Exchange Board of India (SEBI)
3) Insurance Regulatory and Development Authority of India (IRDAI)
4) Pension Fund Regulatory and Development Authority (PFRDA)
5) Financial Stability and Development Council (FSDC)

22. **Who occupies top place in the Forbes' list of highest paid female athletes of 2017, with $27 million in earnings between June 2016 and June 2017?**
1) Serena Williams 2) Maria Sharapova
3) Venus Williams 4) Martina Hingis
5) Garbine Muguruza

23. **World's largest Gold consuming country?**
1) China 2) India 3) USA 4) Turkey
5) None of the above

24. **Who resigns as MD & CEO of Infosys?**
1) Vishal Sikka 2) U.B.Pravin Rao
3) Natarajan Chandrasekaran
4) Rajesh Gopinathan 5) None of these

25. **Which of the following statements is correct regarding 2017 Global Retirement Index?**
1) This Index is published by French asset management company Natixis Global.
2) Norway topped the list followed by Switzerland and Iceland.
3) India was ranked last at 43rd position.
4) The index ranks 43 countries on the basis of four factors viz. the material means to live comfortably in retirement (Material Well-being); access to quality health services (Health); access to quality financial services to help preserve savings value and maximize income (Finances) and a clean and safe environment (Quality of Life).
5) All of the above

26. **Who is the President of Argentina?**
1) Mauricio Macri 2) Michel Temer
3) Raul Castro 4) Michelle Bachelet
5) Enrique Pena Nieto

27. **Which of the following statements is correct about Vice-President of India?**
1) The Vice-President of India (article 63) is the second-highest constitutional office in India after the President of India.
2) The Vice-President of India is also ex officio Chairperson of the Rajya Sabha.
3) The Vice-President is elected indirectly by members of an electoral college consisting of the members of both Houses of Parliament.
4) The Vice-President holds office for five years. 5) All of the above.

28. **As per Census 2011 Final data, India's Literacy Rate?**
1) 72.98% 2) 80.9% 3) 64.6% 4) 94%
5) 61.8%

29. **The day which is celebrated as the Good Governance Day in India is...**
1) 28 February 2) 21 April 3) 29 June
4) 31 October 5) 25 December

30. **Who is the new non-executive Chairman of Infosys?**
1) N.R.Narayana Murthy
2) Nandan Nilekani 3) S. Gopalakrishnan
4) S. D. Shibulal 5) Vishal Sikka

31. **Which of the following novel won the 2017 Man Booker International Prize?**
1) A Horse Walks into a Bar
2) The Vegetarian
3) A Brief History of Seven Killings
4) The Sellout 5) None of the above

32. **The Union government has recently hiked OBC creamy layer ceiling limit to how much for central government jobs?**
1) Rs 6 lakh 2) Rs 8 lakh 3) Rs 10 lakh
4) Rs 12 lakh 5) None of the above

33. **Who is the author of book "I Do What I Do: On Reform, Rhetoric & Resolve"?**
1) Urjit Patel 2) Raghuram Rajan
3) D.Subbarao 4) Y.V.Reddy
5) Bimal Jalan

34. **As per 2017 UNWTO report on least-visited countries, which is the least visited country in 2016?**
1) Tuvalu 2) Kiribati
3) Sao Tome and Principe
4) Montserrat 5) Comoros

35. **As per 2017 UNWTO report on most-visited countries, which is the most visited country in 2016?**
1) France 2) USA 3) Spain
4) China 5) Italy

